


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 19-05-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 216 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కేదార్‌నాధుని దర్శనం పూర్వజన్మ సుకృతం

### నేడు బదరీనాథ్ సందర్శన

### మోదీ పర్యటనకు భారీ బందోబస్తు



డెహ్రాడూన్: చార్‌ధామ్ యాత్రల్లో ఒకటైన ఉత్తరాఖండ్‌లోని పవిత్ర పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్ ఆలయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ శనివారం సందర్శించుకున్నారు. శనివారం ఉదయం డెహ్రాడూన్ చేరుకున్న మోదీ.. అక్కడి నుంచి కేదార్‌నాథ్ వెళ్లారు. కేదారీశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. మోదీ రాక నేపథ్యంలో ఆలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

రెండు రోజుల పాటు ఉత్తరాఖండ్‌లో పర్యటించనున్న మోదీ.. ఆదివారం బద్రీనాథ్ ఆలయాన్ని కూడా సందర్శించనున్నారు. కేదార్‌నాథ్ ఆలయాన్ని మోదీ గతంలోనూ పలుమార్లు దర్శించుకున్నారు. గతేడాది నవంబరు నెలలో దీపావళి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు 2017లో రెండు సార్లు కేదార్‌నాథ్‌కు వచ్చారు.

చివరి విడత పోలింగ్‌కు ఒక్కరోజు ముందు

తరువాయి 2లో..

## ఎన్నికల కౌంటింగ్ పారదర్శకంగా జరగాలి

### కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి

### గొడవలు సృష్టించేందుకు టీడీపీ కుట్రలు పన్నుతుంది

### ఈసీని కలిసిన వైకాపా నేతలు



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల కౌంటింగ్ పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని వైఎస్సార్ సీపీ నేతలు కోరారు. ఈ మేరకు పార్టీ నేతల బృందం శనివారం సీఈసీని కలిసి వినతి పత్రం సమర్పించారు.

అనంతరం పార్టీ ఎంపీ విజయసాయి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, చంద్రగిరి పరిధిలో రీ పోలింగ్ సజావుగా జరిగేలా చూడాలని సీఈసీని కోరినట్లు తెలిపారు.

**ఈసీని కలిసిన వైఎస్సార్ సీపీ నేతల బృందం**

చంద్రగిరి నియోజకవర్గంలో చంద్రబాబు చేస్తున్న అరాచకాలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాం. తన పేషీలో పనిచేసిన అధికారిని కలెక్టర్‌గా నియమించుకొని అరాచకాలు చేస్తున్నారు. ఏప్రిల్11న ఎన్నికలు పూర్తి అయిన తరువాత 12వ తేదీ మా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఏడు పోలింగ్ బూత్‌లపై ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌తో టీడీపీ నేతలు కుమ్మక్కై దళితులను ఎన్నికల్లో పాల్గొనకుండా చూశారు. టీడీపీ బటన్

తరువాయి 2లో..

## పనుల్లో పురోగతి సాధించాలి

- ఎన్టీపీసీ పవర్‌ప్లాంట్ పనుల పరిశీలన
- ప్లాంట్ సీఎండీ గుర్‌దీప్ సింగ్‌తో కేసీఆర్ భేటి
- నేడు భూపాలపల్లిలో పర్యటన



రామగుండం: రామగుండంలోని ఎన్టీపీసీ పవర్‌ప్లాంట్ వద్దకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేరుకున్నారు. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి బయల్దేరిన ఆయన తొలుత పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ఎన్టీపీసీ అతిథిగృహానికి చేరుకున్నారు. అక్కడ ఎన్టీపీసీ సీఎండీ గుర్‌దీప్ సింగ్‌తో భేటీ అయ్యారు. అనంతరం రామగుండంలో కొత్తగా 1600 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న పవర్ ప్లాంట్ వద్దకు చేరుకొని పనుల్లో పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుర్‌దీప్ సింగ్‌తో కలిసి ఆయన పవర్‌ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించారు. సీఎం కేసీఆర్ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసీఆర్ వెంట సీఎస్ ఎస్కే జోషీ, తెలంగాణ ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్ రావు, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

**నేడు భూపాలపల్లిలో పర్యటన**

నేడు భూపాలపల్లి జిల్లాలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ముక్తేశ్వరస్వామికి ప్రత్యేక

తరువాయి 2లో..

## టీవీ9 వ్యవహారంలో పోలీసుల వేగవంత విచారణ



దిల్లీ: ఎన్డీయేతర కూటమి బలోపేతమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిల్లీ పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం దిల్లీ సీఎం కేజ్రీవాల్, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరితో సమావేశమై వివిధ అంశాలపై

తరువాయి 2లో..

## స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో మాక్ కౌంటింగ్

- 23న ఓట్ల లెక్కింపునకు సిబ్బంది హాజరుకావాలి
- మొబైల్ ఫోన్ల అనుమతి ఉండదు
- జాయింట్ కలెక్టర్ జి.సృజన పర్యవేక్షణ



విశాఖపట్నం: ఈ నెల 23న నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు తదితర సిబ్బంది ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆయా నియోజక వర్గాలలో ఉదయం 5 గంటలకల్లా విధులకు హాజరై రిపోర్టు చేయాలని ఆదేశించారు. శనివారం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో జరిగిన మాక్ కౌంటింగ్ కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ జి.సృజన పర్యవేక్షణ జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓట్ల లెక్కింపునకు సంబంధించి పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టడం జరుగుతుందని, ఇవియం ఓట్ల లెక్కింపులో భాగంగా అసెంబ్లీకి సంబందించి 14 టేబుళ్లు, పార్లమెంటుకు సంబందించి 14 టేబుళ్లపై సంబందిత డ్యూటీ అధికారులు సిద్దంగా ఉండాలన్నారు. లెక్కింపు ప్రక్రియకు సంబందించి ఎన్నికల నియమావళి హేండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలన్నారు. అన్ని విభాగాలకు సంబందించిన సిబ్బంది వారికి కేటాయించిన విధులను

తరువాయి 2లో..

## రవిప్రకాశ్, శివాజీపై లుకౌట్ నోటీసు

### విదేశాలకు పారిపోకుండా కట్టడి

టీవీ9 వ్యహారంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. పలుమార్లు నోటీసులు ఇచ్చినా విచారణకు రాకపోవడంతో తదుపరి చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా టీవీ9 మాజీ సీఈవో రవిప్రకాశ్, సినీనటుడు రవిప్రకాష్

తరువాయి 2లో..













# సర్వాంగ సుందరం...పెద్ద చెరువు రూపం: జిల్లా కలెక్టర్



విజయనగరం: జిల్లా కేంద్రంలో ఉన్న పెద్ద చెరువు రూపురేఖలు మార్చి సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పురోగమిస్తున్నామని జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ అన్నారు. శనివారం పెద్దచెరువు శుద్ధిసేవ కార్యక్రమంలో భాగంగా చెరువు గర్భంలో నెలకొన్న చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్‌వ్యర్థాలు, ఇతర దుంగలు తొలగించారు. చెరువు ప్రాంగణం అధికారులతో, ప్రజానీకంతో, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో కళకళలాడింది. ప్రజానీతకంతో వారి ఆశయం కొత్తపుంతలు తొక్కింది. సేవేధ్యేయంగా, పరిశుభ్రతే ధ్యాసగా పురోగమిస్తున్న వారి సత్‌సంకల్పానికి ప్రజలు చేయిచేయి కలిపారు. తండోపతండాలుగా తరలివచ్చారు. సమైఖ్యత చాటారు. సంఘీభావం ప్రకటించారు. దీర్ఘకాలిక ప్రయోజనకారిగా పెద్దచెరువు నిలుస్తుందని చేపట్టిన ఈ కార్యక్రమానికి వచ్చిన స్పందన మరే కార్యక్రమానికి రాలేదనడంలో అతిశయోక్తి లేదు. తాగునీటి నిల్వలు పెంచేందుకు దోహదకారిగా నిలిచే అవకాశం ఉంది. అలాగే పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుంటున్నాది. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని మున్సిపల్ కమీషనర్ కుఆదేశాలు ఇచ్చారు. చెరువు ప్రాంగణంలో పాదచారులు నడిచే విధంగా తీర్చిదిద్దుతామన్నారు.

స్టాల్స్, పార్కులు నెలకొల్పుతామని తెలిపారు. అందరి భాగస్వామ్యంతో అభివృద్ధి చెందుతున్నానదని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.సి.-2 జె.సీతారామారావు, డిఆర్ఓ వెంకటరావు, రెవిన్యూ, వైద్య, హౌసింగ్, బి.సివెల్ఫేర్, మున్సిపల్ కార్పరేషన్,మెప్మా , రచయితల సంఘం, స్వచ్ఛంధ సంస్థలు, అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్‌లో సొంత నిర్ణయాలు వద్దు : జిల్లా కలెక్టర్



విజయనగరం: సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో ఎన్నికల కమీషన్ నియమని బంధనలకు అనుగుణంగా బాధ్యతలు నిర్వర్తించాలనే తప్పా సొంత నిర్ణయాలు తీసుకుని ప్రయోగించరాదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల& స్పష్టం చేశారు.

ఎటువంటి భయం, కంగారు పడకుండా నిదానంగా స్పష్టతతో కౌంటింగ్ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు.. శనివారం కలక్టర్ ఆడిటోరియంలో ఎన్నికల పర్యవేక్షకులు, మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లుకు శిక్షనా కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల చివరి ఘట్టమైనకౌంటింగ్ విజయవంతంగా పూర్తిచేసి దేశంలోనే సజావుగా ఎన్నికలు పూర్తిచేశామన్న గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఇప్పటికి ఎన్నికలు ప్రశాంగా నిర్వహించామన్న గుర్తింపు లభించిందని,అత్యధిక ఓటింగ్ జరిపిన జిల్లాగా రాష్ట్రం చరిత్ర సృష్టించామని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నియమనిబంధనలు ఆకళింపు చేసుకుని బాధ్యతగా, సజావుగా కౌంటింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు. ఒకరోజు ముందు సిబ్బందికి ఏఏ కేంద్రంలో విధులు నిర్వర్తిస్తారనేది వెల్లడిస్తారన్నారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలన్నారు. నిర్ధేశిత సమయంలో కౌంటింగ్ కేంద్రానికి రాని పక్షంలో ఆయా సిబ్బందికి లోపలకి ప్రవేశించే అనుమతి ఇవ్వకపోవడంతోపాటు షోకాజ్ నోటీస్ జారీ అవుతుందని తరుపరి గైరుహాజరు అయిన సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌంటింగ్ టేబుల్‌పై ఏఏ పరికరాలు సమకూర్చాలి, కంట్రోల్ యూనిట్ పనిచేయకపోతే ఏం చేస్తారు..కౌంటింగ్ ఏజంట్లు రాకపతే ఏం చేయాలి, నోటా లెక్కింపు అవసరమా? 17సి పార్టు-2లో ఎవరెవరు రావచ్చు ఇలా పలు అంశాలపై వారిని ప్రశ్నించి వారి జ్ఞానాన్ని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కె.విశ్వేశ్వరరావు, ఎ.ఇ.ఓ.లు అప్పలనాయుడు, పి.ఎన్.వి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఈనెల 21న గ్రంధాలయ ఉద్యమ నేత జయంతి ... వర్ధంతి సభ

విజయనగరం: స్థానిక ఎన్జీఓ హొంలో ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు ఉత్తరాధ్ర గ్రంధాలయ ఉద్యమనేత జయంతి రామలక్ష్మణ మూర్తి వర్ధంతి సభ నిర్వహిస్తున్నామని గ్రంధాలయ ఉద్యమనాయకులు జమ్మ బంగారునాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర ఉపాధ్యా నియోజకవర్గం శాసన మండలి సభ్యులు పాకలపాటి రఘువర్మ విచ్చేస్తారని తెలిపారు. సభకు జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న అధ్యక్షత వహిస్తారని గ్రంధాలయ ఉద్యమకారులు, సాహితీ వేత్తలు, జయంతి వారి మిత్రులు, విచ్చేసి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం : జిల్లా కలెక్టర్

విజయనగరం: వైద్య ఆరోగ్య శాఖకు అధిక ప్రాధాఇన్యత ఇచ్చి జిల్లా ప్రజలను ఆరోగ్యవంతులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్, జిల్లా కలెక్టర్ హరిజవహర్‌లాల్ అన్నారు. శనివారం కలక్టరేట్‌లో సంఘ సమావేశం నిర్వహించారు. మహారాజా జిల్లా ఆసుపత్రి, మహారాణి ఘోషాసుపత్రి, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధికి ఎంతగానో కృసిచేస్తున్నామని అన్నారు. నేషనల్ క్వాలిటీ ఎష్యూరెన్స్, కాయకల్ప విధివిధానాల ప్రకారం భారతప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి రోగులకు మెరుగైన సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్, ఆసుపత్రి అభివృద్ధి సంఘం నిధులు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ నిధులు నుండి వివిధ విభాగాల వైద్య పరికరాలను చిన్నచిన్న భవన మరామ్మత్తులను ఆసుపత్రిలో రోగులకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెఎలిపారు. ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఆమోదంతో కొన్ని పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో పేవార్డు దగ్గర ఉన్న సెప్టిట్ ట్యాంక్ గోడకూలిపోవడం జరిగిందని దాన్ని పున: నిర్మించడం కోసం 70 వేల రూపాయలు వ్యయంతో అనుమతులు ఇచ్చామన్నారు. అలాగే బోరులో పైపులు వేయడం, పూడిక తీయడం కోసం చర్చించామన్నారు. ఇంటర్ కమ్ టెలీఫోన్‌లకు ఎ.ఎం.సి చేయడానికి 10వేల రూపాయలులకు అనుమతులు ఇచ్చామన్నారు. వేసవి దృష్ట్యా రెండు వాటర్ కూలర్స్ కొనుగోలు చేసేందుకు 24వేల 735 రూ.లు, చెల్లించామన్నారు. గోషాసుపత్రిలో హైబ్రిడ్ ఐ.సి.యు కి నాలుగు కొత్త బ్లూస్టార్ 1.5.ఎ.సి.లు మంజూరు జరిగిందన్నారు. జిల్లా, ఘోషా ఆసుపత్రుల సెక్యూరిటీ నియామకానికి ఔట్‌సోరెస్ పోస్టులకు అనుమతి ఇచ్చామని తెలిపారు. కేంద్రాసుపత్రి ముఖ ద్వార వద్ద సెక్యూరిటీ అవుట్‌పోస్ట్ నిర్మించడానికి , ఆసరేషన్ థియేటర్‌లో సి.ఎ.ఆర్.ఎం. మిషన్ మరమ్మత్తుకు 41.300 రూపాయలు కేటాయించడానికి అనుమతులు ఇచ్చామన్నారు. అలాగే 3 కొత్త కంప్యూటర్లు, ప్రింటర్ కొనుగోలుకు 50 వేల రూ.లు నిధులు మంజూరు చేసామన్నారు. గోసాసుపత్రిలో రెండు ఐరన్ గేట్లు, 65 వేల రూపాయల నిధులతో నిర్మించేందుకు అనుమతి అభించిందన్నారు. పలు తీర్మానాలు ఈ సమావేశంలో చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రాసుపత్రి సూపరెంటెండెంట్ కె.సీతారామరాజు, డిఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, డిసిహెచ్‌ఎస్ సభ్యులు డాక్టర్ ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత హెూమియో వైద్యశిబిరం

విజయనగరం: వేసవి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వడ దెబ్బ తగలకుండా ముందు జాగ్రత్తగా ఉచితంగా హెూమియో మందులను ప్రముఖ హెూమియో వైద్యులు డాక్టర్ గాడి ప్రసాద్‌చే 19వ తేదీ ఉదయం 8 గంటలకు ఆర్ అండ్ బి సమీపంలో గల రైతుబజారులో పంపిణీ చేయించనున్నామని, రైతులు, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలయన్స్‌క్లబ్ ఐసీసీ కౌన్సిల్ ఛైర్మన్ సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆంధ్ర సాహితీ కుసుమం కొమర్రాజు లక్ష్మణరావు - బొద్దుల నరసింగరావు

విజయనగరం: ఆంధ్ర సాహితీ కుసుమము కొమర్రాజు లక్ష్మణరావు అని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొద్దుల నరసింగరావు అన్నారు. కొమర్రాజు లక్ష్మణరావు జయంతిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం పట్టణశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. కొమర్రాజు శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయము పేరిట దేశంలో లభ్యమయ్యే అన్ని గ్రంధాలు సేకరించి ఒక గ్రంథాలయమును స్థాపించారని, విజ్ఞానసర్వస్వం పేరిట ఒక ప్రాజక్టు కూడా చేసారని విజ్ఞానచంద్రికామండలిని స్థాపించారని యువత కొమర్రాజును స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెన్నేటి శ్రీసూర్యనారాయణమూర్తి, సంఘం అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, ఉపాధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహ జయంతి

విజయనగరం : స్థానిక సంతపేట శ్రీజగన్నాధస్వామి ఆలయంలో నృసింహజయంతి సందర్భంగా చందన సేవ, ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. శ్రీమద్భాగవతం, నృసింహ విరావం ఘట్టం, పారాయణ, ప్రవచనాలు జరిగాయి. దేవస్థానం ఇఓటి. అన్నపూర్ణ , జగన్నాధస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులుజి.వి.వి.జగన్నాధాచార్యులు, అర్చకులు నరసింహాచార్యులు, రమణాచార్యులుసేవాసమితి సభ్యులు బాబాజీ, నానాజి, దాడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

### కన్నులపండువగా శ్రీక్షేత్రమ్‌లో చందనోత్సవం



విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీసమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దేవాలయంలో చందనోత్సవం కన్నుల పండువగా జరిగింది. వైశాఖ శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం చామర్తి నరసింహాచార్యులు(రమేష్) భద్రం విద్యాసాగర్‌ల ఆధ్వర్యంలో శ్రీనివాసునికి చందనోత్సవం ఘనంగా నిర్వహించారు.

భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో వైద్యసేవలు



పెద్దాపురం : పెద్దాపురం ఏరియా ఆసుపత్రి పరిధిలో గల ప్రజలకు, ఎల్లవేళల వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్ బి.ఎన్.గుప్తా తెలిపారు. వేసవి తీవ్రత నేపధ్యంలో అధిక సంఖ్యలో రోగులు రావడం జరుగుచున్నదని, వారికి తక్షణమే చికిత్స అందజేసి, అత్యవసర సేవలకు కాకినాడకు పంపడం జరుగుచున్నదని గుప్తా తెలిపారు. ఇటీవల డెంగ్యూ-2 కేసులు, మలేరియా వ్యాధిగ్రస్తులు 2 కేసులను అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ, జిజిహెచ్‌కి పంపడం జరిగినదని తెలిపారు. ప్రతి దినం సుమారు 300మంది అవుట్ పేషెంట్లు చికిత్స కొరకు ఆసుపత్రికి రావడం జరుగుచున్నదని, నిత్యం వైద్యసేవలు అందుబాటులో వుండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగినదని డా.గుప్తా తెలిపారు. ఈ సమావేశంలో కాంపౌండర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### శ్రీముఖలింగేశ్వరుని సేవలో ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి

జలుమూరు : ప్రసిద్ధ పుణ్యతీర్థం, దక్షిణ కాశీగా పేరుగాంచిన జలుమూరు మండలం శ్రీముఖలింగేశ్వరస్వామి క్షేత్రంలోని శ్రీముఖలింగేశ్వరస్వామిని ముఖ్యమంత్రి కార్యాలయం కార్యదర్శి (అమరావతి) దుర్గాప్రసాదరావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవాదాయశాఖ సిబ్బంది, అర్చకుల సంఘం సభ్యులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఆయన పేరు, గోత్రనామాలతో స్వామివారికి ఏకవారాభిషేకం నిర్వహించారు. ఆలయ విశిష్టత, స్వామి పురాణగాథను అర్చకులు చదివి వినిపించారు. ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

## ఎన్నికల కౌంటింగ్ పారదర్శకంగా జరగాలి

నొక్కి అన్ని ఓట్లు కూడా వేయించుకున్నారు. దానిపై విచారణ చేయించి పీవోను నిజంగా కలెక్టర్ బెదిరించారు. అతను ప్రాణభయంతో రిగ్గింగ్ జరగలేదని కలెక్టర్ రాయించారు. ఒక్కసారి సీసీ పుటేజ్ చూడాలని కోరినా ఆయన తోసిపుచ్చారు. సీఈవోకు ఫిర్యాదు చేయడంతో అందరూ కూడా సీసీ పుటేజ్ చూసి ప్రజాస్వామ్య చరిత్రలో ఇంతటి దుర్మార్గం ఎక్కడ జరిగి ఉండదని విస్మయం వ్యక్తం చేశారు. 2014 ఎన్నికల్లో కూడా ఈ ఐదు పోలింగ్ బూత్‌ల్లో కూడా అన్ని టీడీపీకే ఓట్లు పడ్డాయి. ఒక్క ఓటు కూడా ఏ రాజకీయ పార్టీకి పడలేదు. ప్రణాళిక బద్ధంగా ఇలా చేస్తున్నారు. కలెక్టర్ ప్రద్యూమ్న మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈసీని కోరాం. దళితుల్లో ఎవరైనా పుట్టాలా అని హీనంగా మాట్లాడిన చంద్రబాబు.. దళితులు ఓటు వేయకుండా అడ్డుకున్నారు. చంద్రబాబు దళిత ద్రోహిగా ముద్రపడ్డారు. వివిధ అంశాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. మాక్ పోలింగ్ జరిగినప్పుడు ఈవీఎంలు అన్నీ కూడా క్లియర్ చేస్తారు. వీవీప్యాడ్‌లలో ఎక్కువ ఓట్లు వస్తాయి. దీనిపై ఒక స్పష్టత ఇవ్వాలని ఎన్నికల కమిషన్‌ను కోరాం. రాప్తాడు నియోజకవర్గంలోని రిటర్నింగ్ అధికారి మంత్రి పరిటాల సునీతకు తొత్తుగా పని చేస్తున్నారన్న విషయాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. ఆమెను కౌంటింగ్ విధుల నుంచి తొలగించాలని కోరాం. టీడీపీలో గుండాలను, రౌడీలను పోలింగ్ కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించారు. వీరు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కుట్రలు చేస్తున్నారు. ఈ విషయాన్ని కూడా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాం. పోస్టల్ బ్యాలెట్ విషయంలో కూడా ఫిర్యాదు చేశాం. చాలా కేసుల్లో ఓరిజినల్‌గా ఉన్న పోలింగ్ స్టేషన్లలో ఓట్లు వేశారు. మరికొందరు డుప్లికేట్ ఓట్లు వేశారు. ఈ విషయాలన్నీ కూడా ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. ఏపీ పోలీసులను కాకుండా సెంట్రల్ పోలీసులను నియమించాలని, చిత్తూరు జిల్లా కలెక్టర్‌ను, ఆర్‌వోను కౌంటింగ్ విధుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశాం. అని విజయసాయి రెడ్డి తెలిపారు.

**బాబుకు పదవి లేనిదే నిద్రపట్టదు: మేకపాటి**

చంద్రబాబుకు అధికారం లేనిదే ఆయన జీవితం గడిచే పరిస్థితి లేదు. అందుకే ఎలాగైనా గెలవాలనే కుట్రలు చేస్తున్నారు. కౌంటింగ్ రోజు గొడవలు సృష్టించాలని చూస్తున్నారు. కౌంటింగ్ శాంతియుతంగా జరిగేలా చూడాలని మేం సీఈసీని కోరామని మేకపాటి రాజమోహన్ రెడ్డి తెలిపారు.

## కేదార్‌నాధుని దర్శనం పూర్వజన్మ సుకృతం

మోదీ కేదార్‌నాథ్ ఆలయాన్ని దర్శించుకోవడం ఆసక్తిగా మారింది. ప్రధాని పోటీ చేస్తున్న వారణాసి నియోజకవర్గంలోనూ ఆదివారం ఎన్నిక జరగనుంది. ఇక ప్రధానిగా ఈ ఐదేళ్లలో మోదీ తొలిసారిగా శుక్రవారం మీడియా సమావేశంలో పాల్గొన్న సంగతి తెలిసిందే.

## పనుల్లో పురోగతి సాధించాలి

పూజలు నిర్వహిస్తారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు. జులైలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోయాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ఆ దిశగా పనుల పురోగతి, ఇతర అంశాలపై అధికారులు, ఇంజినీర్లతో ముఖ్యమంత్రి సమీక్షిస్తారు.

## స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో మాక్ కౌంటింగ్

చెక్ లిస్టు ప్రకారం పక్కాగా ఉండాలన్నారు. ప్రతి రౌండ్ లెక్కింపును ముందుగా సువిధ యాప్‌లో డేటా ఎంట్రీ చేసిన తరువాతనే 17 సి ఫారం నందు ఏజెంట్లకు చూపించాలన్నారు. రౌండ్ వారీ ఫలితాలను ఫారం 20 లో నమోదు చేయాలన్నారు. అనంతరం వివిప్యాట్ స్లిప్పుల లెక్కింపునకు సంబందించి పిజియన్ బాక్సులను అందుబాటులో ఉంచుకొని లెక్కింపు చేపట్టాలన్నారు. గెలిచిన అభ్యర్థులకు 21 సి ఫారంలో డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రతి రౌండువారీ ఫలితాలను మీడియా కేంద్రాలకు అందించాల్సి ఉంటుందన్నారు. ఎలక్ట్రానిక్ ట్రాన్సిమిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ ద్వారా వచ్చిన ఓట్లను జాగ్రత్తగా లెక్కించాలన్నారు. ఎన్నికల సిబ్బందికి మొబైల్ ఫోన్ల అనుమతి ఉండదన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ 2 ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. గున్నయ్య ఇతర అధికారులు హాజరయ్యారు.

## టీవీ9 వ్యవహారంలో పోలీసుల వేగవంత విచారణ

చర్చించారు. శనివారం ఉదయం ఏపీ భవన్‌లో సీపీఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, డి.రాజాతో సమావేశమై మే 23 ఎన్నికల ఫలితాల అనంతరం భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఏపీ భవన్ నుంచి రాహుల్ నివాసానికి వెళ్లిన చంద్రబాబు ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈనెల 19న తుది విడత పోలింగ్ ముగియనుండటంతో ఎన్డీఏకు ఎన్నిసీట్లు వచ్చే అవకాశముంది, యూపీఏకు ఎన్ని సీట్లు వస్తాయి, మే 23 తర్వాత అనుసరించాల్సిన కార్యాచరణ.. తదితర అంశాలపై చర్చించినట్టు సమాచారం. ఎన్డీయేతర కూటమిని బలోపేతం చేసేందుకు ఇంకా.. ఏఏ పార్టీల నేతలతో చర్చలు జరపాలి అనే అంశం కూడా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఇరువురు నేతలు దాదాపు గంటపాటు చర్చించారు. రాహుల్‌తో భేటీ తర్వాత శరద్‌పవార్, శరద్‌యాదవ్‌తో చంద్రబాబు భేటీ కానున్నారు. అనంతరం చంద్రబాబు బృందం లఖ్‌నవూ వెళ్లి బీఎస్పీ అధినేత్రి మాయావతితో సమావేశం కానున్నారు.

## రవిప్రకాశ్, శివాజీపై లుకౌట్ నోటీసు

పై సైబరాబాద్ పోలీసులు లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. వివిధ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న రవిప్రకాశ్, శివాజీ విదేశాలకు పారిపోకుండా ఈనోటీసులు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు. విమానాశ్రయాలు, నౌకాశ్రయం అధికారులను అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. టీవీ9 వ్యవహారంలో ఏబీసీఎల్ పత్రాల ఫోర్జరీ, నకిలీ పత్రాలు సృష్టించారని రవిప్రకాశ్, శివాజీపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. విచారణకు హాజరుకావాలని ఇప్పటికే రెండు సార్లు నోటీసులు జారీ చేసినా రవిప్రకాశ్, శివాజీ హాజరుకాకపోవడంతో చివరికి లుకౌట్ నోటీసులు జారీ చేశామని పోలీసులు వెల్లడించారు. రవిప్రకాశ్, శివాజీ కోసం మూడు బృందాలు గాలిస్తున్నాయని వెల్లడించారు.

# ఉత్తరంలో వైకాపా దే విజయం - కెకె రాజు



విశాఖపట్నం : బాలయ్య శాస్త్రి లే ఔట్ లో గల విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కార్యకర్తలు తో ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె.రాజు సమావేసమయ్యారు. ఈ సమావేశంలో బూత్ లు వారి కౌంటింగ్ ఏజెంట్లు , వారి విధి విధానాలు గురించి చర్చించారు. గత నెల 11 న ఎన్నికల ఫలితాలు ఈ నెల 23 న వెలువాడునున్న నేపధ్యంలో వై కా పా విజయం తధ్యమని దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సమావేశంలో దుప్పలపూడి శ్రీనివాస్ , పోతు సత్యనారాయణ, రాయుడు శ్రీను, పైడి రత్నాకర్, షేక్ బాబ్జి ,తదితరులు పాల్గొన్నారు.

# లెక్కింపు సిబ్బందికి శిక్షణ...

యానాం : ఈ నెల 23న జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి పరిపాలనాధికారి శివరాజ్ మీన పర్యవేక్షణలో కందస్వామి సిబ్బంది కి శిక్షణ లెక్కింపు పై అవగాహన కల్పించారు స్థానిక సర్వ శిక్ష అభియాన్ సమావేశపు హాలులో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, అధికారుల తోపాటు ఓట్ల లెక్కింపులో పాల్గొన్ను సిబ్బందికి సైతం ప్రత్యేక శిక్షణ ఇస్తూ అన్ని కోణాల్లో లెక్కింపు పై అవగాహన కల్పించారు విధంగా పోస్టల్ బ్యాలెట్ వివి ప్యాడ్ స్లిప్పులు లెక్కింపు సంబంధించి సిబ్బందికి శిక్షణ కల్పించారు.

పుదుచ్చేరి ఏకైక లోక్సభ స్థానానికి జరిగిన ఎన్నికలలో 18 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు దీనికి సంబంధించి లెక్కింపు ప్రక్రియ కు సంబంధించిన వెరపాటు లు చేస్తున్నారు.

# జర్నలిస్టుల ప్రమాద బీమా పథకం కొనసాగించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఎపిఎంఎఫ్ వినతి



విశాఖ సిటీ: వర్కింగ్ జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పథకాన్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఎపిఎంఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఢిల్లీ బాబు రెడ్డి కోరారు. ఈ మేరకు సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి. సుబ్రహ్మణ్యం, సమాచార, పౌరసంబంధాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి లక్ష్మీనరసింహంలకు వినతిపత్రాలు సమర్పించారు. మే 26వ తేదీతో పథకం కాలపరిమితి ముగుస్తోందని, ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో పథకం కొనసాగింపుపై సందిగ్ధత నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, సమాచార సేకరణలో భాగంగా నిరంతరం పయనిస్తూ అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఢిల్లీ బాబు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రూ.198 చొప్పున జర్నలిస్టులు, అంతే మొత్తం వాటాను ప్రభుత్వం చెల్లించే ఈ పథకం వల్ల ఎవరైనా జర్నలిస్టు ప్రమాదవశాత్తూ మరణిస్తే ఆ కుటుంబానికి రూ. పది లక్షలు బీమా మొత్తం లభిస్తోందని ఆయన వివరించారు. ఈ ప్రమాద బీమా పథకాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఢిల్లీ బాబు కోరారు. పథకం కొనసాగింపునకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్ వి సుబ్రహ్మణ్యం ఎపిఎంఎఫ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఢిల్లీ బాబుతో పాటు ఎపిఎంఎఫ్ నాయకులు చోడిశెట్టి స్వామినాయుడు, బోళ్ళ సతీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు ప్రశాంతంగా ఉండేందుకు అందరూ సహకరించాలి

## రూరల్ సిఐ రేవతమ్మ



నర్సీపట్నం: ఈ నెల 23న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగనున్న నేపథ్యంలో గ్రామాలు ప్రశాంతంగా ఉండేందుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ కోరారు. శనివారం నర్సీపట్నం రూరల్ పోలీస్‌స్టేషన్ మండలంలోని వివిధ రాజకీయ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కౌంటింగ్ ముగిసే వరకు ప్రశాంతంగా ఉండాలన్నారు. కించపరిచే మాటలు, ప్రవర్తనలు చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో కౌంటింగ్ రోజున అల్లర్లు, ఘర్షణలు చోటుచేసుకోకుండా నాయకులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# గీతం విశ్వవిద్యాలయంలో బుద్ధ జయంతి



సాగర్‌నగర్: గీతం విశ్వవిద్యాలయంలో బుద్ధ జయంతిని శనివారం శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని గౌతమ బుద్ధుని విగ్రహం వద్ద ఇన్చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కే శివరామక ృష్ణ, గీతం హైదరాబాద్ ప్రొఫెసర్ ఎం. శివ ప్రసాద్, బెంగళూరు క్యాంపస్ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే శివ పుల్లయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె బాలాజీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే లక్ష్మీప్రసాద్, ప్రొఫెసర్ రామ్మోహన్, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ కే వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇన్చార్జి వైస్ ఛాన్సర్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు శాంతికి , సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉగ్రవాదం తీవ్రవాదం పెరుగుతున్న ప్రస్తుత ప్రపంచంలో గౌతమ బుద్ధుని బోధనలకు ఎంతో ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.

# పిజిఈసెట్‌లో లిఖితకు 11వ ర్యాంకు

యలమంచిలి రూరల్: యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందిన వీసం లిఖిత శిరీష పిజిఈసెట్ 2019లో రాష్ట్రంలో 11వ ర్యాంకు సాధించిందని ఆమె తండ్రి వీసం ప్రసాద్ చెప్పారు. నూజివీడు ట్రిపుల్ ఐటిలో బీటెక్ పూర్తి చేసిన ఈమె ఎంటెక్ చేయడానికి ప్రత్యేక పరీక్ష రాశారు. ఈమె తండ్రి ప్రసాద్ మండలంలోని పురుషోత్తపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. తల్లి గృహిణి. కాకినాడ జేఎటియూలో చేరాలని భావిస్తున్నానని, పిహెచ్‌డి చేసి ప్రొఫెసర్ కావాలని కోరుకుంటున్నానని లిఖిత చెప్పారు. ఈమెకు మంచి ర్యాంకు రావడం పట్ల ఏటికొప్పాక గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# పాత్రికేయుల పిల్లలకు ఉపకారవేతనాలు

## 20తో ముగియనున్న ధరఖాస్తుల గడువు .. జర్నలిస్టులకు అవార్డుల ప్రదానం

## విజెఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు



విశాఖపట్నం : వైజాగ్ జర్నలిస్ట్‌ల ఫోరమ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల పిల్లలకు జూన్ 9న ఉపకార వేతనాలు పంపిణిచేయడంతోపాటు ఆదే రోజు ప్రతిభకు ప్రోత్సాహం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, మీడియా అవార్డుల కమిటి ఛైర్మన్ ఆర్. నాగరాజుపట్నాయక్‌లు తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వీరు మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్శిటీ వై.వి.యస్. మూర్తి ఆడిటోరియంలో జర్నలిస్టుల పిల్లలకు ఎల్.కె.జి. నుండి ఇంటర్‌మీడియట్ వరకు (స్టేట్, సిబిఎస్.ఇ) ఉపకారవేతనాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ నెల 20 లోగా డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విద్యార్థుల మెరిట్ మార్కుల జాబితా, పాస్‌పోర్టు సైజు ఫోటో, దరఖాస్తును విధిగా జర్నలిస్టులు అందజేయాలన్నారు. ఆదే రోజు మీడియ అవార్డులను అతిదులు చేతులు మీదుగా ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ప్రతిష్టాత్మకమైన కపిలగోపాలరావు, మసూనా మాస్టరు స్మారక అవార్డులతో పాటు రెండు స్పెషల్ జ్యూరీ అవార్డులు, విభిన్న అంశాల్లో ప్రతిభ చూపిన జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, వీడియో జర్నలిస్టులు, వెబ్ జర్నలిస్టులకు ఈ అవార్డులు అందజేస్తామన్నారు. అవార్డులతో పాటు నగదు బహుమతులు, ప్రశంసాపత్రం అందజేసి అవార్డు గ్రహీతలను సత్కరిస్తామన్నారు. ఆయా కార్యక్రమాలు జూన్ 9న ఉదయం అల్పాహారం తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపకార వేతనాల పంపిణీ, అవార్డుల ప్రదానం, విందు భోజనం వరకు కొనసాగుతాయన్నారు. వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు మాట్లాడుతూ వి.జె.ఎఫ్. ప్రెస్ క్లబ్ కార్యక్రమాలను దేశంలో ఇతర ప్రెస్‌క్లబ్‌లు ఆదర్శనీయంగా తీసుకుంటున్నాయన్నారు. అందరి సహకారంతో ఆయా కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నామన్నారు. జూన్ 9న జరిగే ప్రతిభకు ప్రోత్సహం కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వి.జె.ఎఫ్. ఉపాధ్యక్షులు టి. నానాజీ, కోశాధికారి పి.ఎన్. మూర్తి జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, డేవిడ్‌రాజ్, గయాజ్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

## ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు



నాతవరం: గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు తెలిపారు. శనివారం నాతవరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్రంగా కాస్తుండటంతో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు దృష్టిసారించి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు.

ఎస్సై వి.సత్యనారాయణ మాట్లాడుతూ వేసవిలో దొంగతనాలు అధికంగా జరిగే అవకాశం ఉందని, కావున ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, పిహెచ్‌సి వైద్యాధికారి ప్రసన్న, ఆసుపత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, ఎంపిడిఒ కార్యాలయ సూపరిండెంటెంట్ బంతు సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నమాచార్యుని జయంతి



విశాఖపట్నం : అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డాక్టర్ శోభారాజ్ స్థాపించిన అన్నమాచార్య భావనావాహిని విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో రామ్‌నగర్ మెయిన్ రోడ్డు దరి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో అన్నమా చార్యుని 611వ జయంతి సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నమాచార్య సంకీర్తనా గానం అందరినీ ఆకట్టుకుంది. నగరానికి చెందిన ప్రముఖ సంగీత విద్వాంసులు బి.కృష్ణమాచార్యుల వారి శిష్య బృందం పి.ఎస్.అక్షిత, వి.హాసిని, వి.శ్రీతేజశ్వినిలు అన్నమా చార్య సంకీర్తనలు మధురంగా ఆలపించి భక్తజనుల మన్ననలను పొందారు. సంకీర్తనా కార్యక్రమానికి మృదంగంపై హరివంశి, తాళంపై ఎం.వెంకట రాజశేఖర్‌లు సహకరించారు. అన్నమాచార్య సంకీర్తనల విశిష్ఠ తలపై ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ప్రసంగించారు. దీనికి ముందు ఎ.అన్నపూర్ణ నేతృత్వంలో సామూహికంగా శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహిం చడమైనది. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ విష్ణు సహస్ర నామ పారా యణము మరియు అన్నమాచార్య సంకీర్తనలో పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అందజేయడ మైనది. ఈ కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ ఎ.పి.ఎస్. మూర్తి, ప్రోగ్రామ్ కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం.వి.రాజశేఖర్, ఎ.అన్నపూర్ణ, జె.సోమయాజులు, పవన్ కుమార్ ఆచార్య, మఠం అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఇంటర్ ప్రవేశాలకు 20తో గడువు పూర్తి

రావికమతం: మరుపాక మోడల్ స్కూల్‌లో ఇంటర్‌లో ప్రవేశాలకు ఈ నెల 20వ తేదీతో గడువు ముగియనున్నట్టు ప్రిన్సిపాల్ జి.కృష్ణవేణి తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇంటర్ మొదటి సంవత్సరానికి సంబంధించి ఎంపిసి, బైపిసి, సిఈసి, ఎంఈసి గ్రూపుల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ప్రతీ గ్రూపులో 20 సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

# గుండుపాలకు తాగునీటి సరఫరా

గొలుగొండ: గుండుపాల గ్రామానికి తాగునీటి కష్టాలు తీరాయి. నెల రోజుల నుంచి తాగునీరు సక్రమంగా అందకపోవడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యపై పత్రికల్లో వార్తలు రావడంతో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఎంపిడిఒ రవికుమార్ స్పందించారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి వారు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా పైపులకు మరమ్మత్తులు చేపట్టి తాగునీటి సరఫరా పునరుద్ధరించారు.

# దళిత మహిళపై దాడి అమానుషం



డాబాగార్డెన్స్: విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో దళిత మహిళ అయిన ఒలిగింటి కన్నతల్లిపై, ఆమె కుటుంబంపై అగ్రకులాలకు చెందిన బేగా వెంకట రాజ రాజేశ్వరి తదితరులు అత్యాచారం, వేధింపులు చేయడం సమంజసం కాదని దళిత సంఘాల సీనియర్ నాయకుడు, అంబేద్కర్ భవన్ చైర్మన్ బొడ్డు కళ్యాణ్ రావు పేర్కొన్నారు. శనివారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కన్నతల్లిపై జరిగిన ఈ అమానుషం పై పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసినా సరైన న్యాయం చేయడం లేదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నిర్వీర్యం చేసే దిశగా కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే జిల్లా యంత్రాంగం స్పందించి కన్నతల్లి పై జరిగిన అత్యాచార, వేధింపులపై ప్రభుత్వం రక్షణ కల్పించి తాసిల్దార్ తదితరులు సందర్శించి తగిన పరిహారం కూడా కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు బోను క ృష్ణ, జీ .వి. ప్రభాకర్ రావు , చిన్నారావు, కాకర రమణ, రామారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# డెంగీ, మలేరియా కేసులు విజృంభించకుండా విధులు నిర్వర్తించండి

- సకాలంలో చికిత్స అందించండి - దోమకారక వ్యాధులు నివారణ లక్ష్యంగా పనిచేయండి
- స్పెషల్ డ్రైవ్ సర్వయిలెన్స్ నిర్వహించడం దోమల నివారణకే
- వారంలో వచ్చిన జ్వరాల వివరాలు, నివారణ పై దృష్టి
- బయాలజిస్ట్, జిల్లా మలేరియా అధికారులు పర్యవేక్షించాలి
- అందరు ప్రత్యేక అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి
- ఓపెన్ సైట్స్, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించండి - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : నగరంలోని అన్ని జోన్లు, వార్డులలో డెంగీ, మలేరియా కేసులు విజృంభించ కుండా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. కాన్ఫరెన్స్ హాలులో ప్రతి శనివారం మలేరియా, డెంగీ వ్యాధుల నివారణపై నిర్వహించే సమీక్ష సమావేశానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరికైనా జ్వరం సోకితే, సకాలంలో చికిత్స అందించాలని, ఆసుపత్రులు, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంల సహకారం తీసుకోవాలని హితవు పలికారు. దోమకారక వ్యాధుల నివారణ లక్ష్యంగా అందరు విధులు నిర్వర్తించాలని కోరారు. ఇప్పటికే ముందస్తుగా జ్వరాల నివారణ, దోమల ఉత్పత్తి, నివారణ కార్యక్రమాలపై విస్కృతంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. అదేవిధంగా మే 11, 12 తేదీలలో దోమలపై దండయాత్ర మాదిరి స్పెషల్ సర్వయిలెన్స్ నిర్వర్తించామని, అందులో పాల్గొన్న అందరికి అభినందనలు తెలిపారు. ప్రతి వారంలో వచ్చిన జ్వరాలు, తీసుకొన్న చర్యలు, చికిత్స, నివారణపై సమీక్షించనున్నట్లు వివరించారు. బయాలజిస్ట్, జిల్లా మలేరియా అధికారి సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అందరు జోనల్, వార్డుల ప్రత్యేక అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించడం ద్వారా ఆరోగ్య విశాఖకు దోహదపడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆయా వార్డులలో ఓపెన్ సైట్స్, నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించాలని కోరారు. రోజువారి సర్వయిలెన్స్, మలేరియా బృందాలు వార్డులలో పర్యటించాలని ఆదేశించారు. దోమల ఉత్పత్తి, వ్యాప్తి, లార్వాలను గుర్తించి దోమలు వ్యాపించకుండా చూడాలని పేర్కొన్నారు. మలేరియా సిబ్బంది, రోజువారి సిబ్బంది హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. . సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్లు జివివియస్ మూర్తి, టి.సకలారెడ్డి, యుసిడి పిడి డి.శ్రీనివాసన్, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, యస్.ఇ ప్రసాదరాజు, బయాలజిస్ట్ పైడిరాజు, అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, అందరు వార్డు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

కష్టాలు తీర్చు కాలాంజనేయుడు

శని ప్రభావాన్ని తొలగించే శివుడు

వార్త 4లో...

# ట్యాంకర్లతో తాగునీరు సరఫరా

రోలుగుంట: మండలంలోని జేపి.అగ్రహారం గ్రామంలో స్థానిక వైసిపి నాయకుల సౌజన్యంతో ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేశారు.

సుమారు 1600 జనాభా కలిగిన ఈ గ్రామంలో ప్రజలకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తాగునీరు సరఫరా చేస్తున్న రెండు నీటి పథకాల్లోను తాగునీటి వనరులు అడుగంటిపోయాయి. దీంతో తాగునీటి సమస్య మొదలైంది.

సమస్యను గుర్తించిన స్థానిక వైసిపి నాయకులు చిటికెల వెంకటసత్యనారాయణ, మాజీ సర్పంచ్ సన్యాసిదేముడు, సంజీవి తదితరులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. ట్యాంకర్లతో నీటిని సేకరించి గ్రామానికి తీసుకొచ్చి తాగునీరు అందిస్తున్నారు. వేసవి ముగిసే వరకూ ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేస్తామని నాయకులు తెలిపారు.

# చంద్రబాబు ప్రధాని కావడమే ప్రాంతీయ పార్టీల సంకల్పం

## మోడీ వ్యతిరేకంగా ఏకమవుతున్న పార్టీలు .. 24న విశాఖలో టిడిపి విజయోత్సవ సభ

## బి .వి. రామ్, పెద్దాడ రమణ



డాబాగార్డెన్స్: చంద్రబాబు ప్రధాని కావడమే ప్రాంతీయ పార్టీల సంకల్పమని, మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జాతీయ నేతలను చంద్రబాబు ఏకం చేస్తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి. వి. రామ్ శనివారం ఓ హెటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ఈ నెల 24న ఉదయం హెటల్ దసపల్లా వేదిక హాల్లో టీడీపీ విజయోత్సవ సభ ఏర్పాటు చేయబోతున్నామని ఆయన తెలిపారు. రావణ రాజ్యం వద్దని ప్రజలు రామరాజ్యం కోరుకొని చంద్రబాబుకు ఓటు వేశారని తెలిపారు. ఓటింగ్ శాతం పెరగడంతో టిడిపికి అనుకూలత ఏర్పడిందన్నారు. ఈ సి ఎన్నికల నిర్వహణలో పూర్తిగా విఫలమైందన్నారు. తెలుగుదేశం పార్టీ దళిత కులాల సీనియర్ నాయకుడు పెద్దాడ రమణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివ ృద్ధి కోసం చంద్రబాబు ప్రధానమంత్రి పదవిని సైతం వదులుకున్నారన్నారు. 23న జరగనున్న ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం పార్టీ విజయఢంకా మోగించి రాష్ట్రానికి సీఎంగా చంద్రబాబు మరల వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మోడీ అధికారంలోకి రావడానికి చంద్రబాబు ఎంతో సాయం చేస్తే, ఆ సహాయాన్ని మరచి మోడీ చంద్రబాబుపై, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పై కక్ష కట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆంధ్ర రాష్ట్రానికి బీజేపీ ప్రభుత్వం చేసిన అన్యాయం ప్రజలంతా గమనించి చంద్రబాబుకు అండగా నిలిచారన్నారు. పోలవరం, పట్టిసీమ, రాజధాని అమరావతి నిర్మాణం పై జగన్ మీడియా దుష్ప్రచారం తగదన్నారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం%శ% లో మరలా తెలుగుదేశం పార్టీయే అధికారంలోకి రాబోతుందని పెద్దాడ రమణ తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

### ప్రధాని రేసులో లేం

ఎన్నికలు దాదాపుగా ముగింపునకు వచ్చిన తరుణంలో తాము ప్రధాని పదవిపై పట్టుబట్టబోమంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం విజ్ఞతతో కూడుకున్న వ్యాఖ్య. కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ఏదైనా ప్రాంతీయ పార్టీ నాయకుడికి (ప్రధానిగా) మద్దతు ఇవ్వడానికి వెనుకాడబోమని కాంగ్రెస్ పార్టీ ప్రముఖుడు గులాం నబీ ఆజాద్ సిమ్లాలో స్పష్టం చేశారు. మా పార్టీ నాయకత్వం ఈ విషయం ఇప్పటికే స్పష్టం చేసిందని కూడా ఆయన అన్నారు. అంతకుముందు రోజు పాట్నాలో కూడా ఇదేరీతిలో మాట్లాడారు. ప్రధాని పదవిని వివాదంగా మార్చబోమని కూడా ఆయన అన్నారు. దీన్నిబట్టి కేసీఆర్ ఊహించినట్టుగానే- బీజేపీ మెజార్టీ సాధించలేదని, ఆ స్థానాన్ని కాంగ్రెస్ భర్తీ చేయలేదనీ స్పష్టమవుతున్నది. ప్రాంతీయ పార్టీలు కలిసికట్టుగా ఉంటే, ఫెడరల్ ఫ్రంట్‌కు ఏదో ఒక జాతీయపార్టీ మద్దతు ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని కూడా కేసీఆర్ సరిగ్గానే అంచనావేశారు. ఇందుకోసం రాష్ట్రాలు పర్యటించి ప్రాంతీయ పార్టీలకు తమ సంఘటిత శక్తిపై విశ్వాసం కలిగించారు. ఫలితాలు వెలువడగానే ఎన్డీయే ముక్కలవుతుందని తృణమూల్ కాంగ్రెస్ నాయకులు డెరెక్ ఒ బ్రియెన్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు అనివార్యంగా బీజేపీతో ఉన్న ఈశాన్య పార్టీలన్నీ బయటికి వస్తాయని ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో తమ ప్రత్యర్థులైన కాంగ్రెస్, వామపక్షాలు కూడా కలిసివస్తాయంటూ, బెంగాల్ మ్యాచ్ వేరు, ఢిల్లీలో మ్యాచ్ వేరు అన్నారాయన. బీఎస్పీ నాయకురాలు మాయావతి, ఎస్పీ నేత అఖిలేశ్, కేరళ ముఖ్యమంత్రి విజయన్ తదితరులు ఇటీవలికాలంలో చేసిన వ్యాఖ్యలు జాతీయపార్టీల పల్లకి మోయకూడదనే భావనను బలపరుస్తున్నాయి. సాధారణంగా అయితే కాంగ్రెస్ పార్టీ కేంద్రకంగా యూపీఏ అధికారం చేపట్టడానికి ప్రయత్నించేదే. ఇప్పటికీ అవకాశం వస్తే తాము పీఠం పై కూర్చోవాలనే ఆశ ఉన్నది. కానీ ఫెడరల్ ఫ్రం ట్ ప్రతిపాదన తర్వాత ఎన్నికలకు ముందు నుంచే ప్రాంతీయ పార్టీల వైఖరి దృఢంగా మారింది. కాంగ్రెస్ పార్టీ వ్యవహార సరళి ప్రాంతీయ పార్టీలతో ఎడాన్ని పెంచింది. పశ్చిమ, మధ్య రాష్ట్రాల లో బీజేపీ పట్ల వ్యతిరేకతను తమకు అనుకూలంగా మలుచుకోవడంలో కాంగ్రెస్ పార్టీ పెద్దగా సఫలం కాలేదని తెలుస్తున్నది. దీంతో ప్రాంతీయపార్టీలతో కనీసం సంప్రదింపులు జరిపే సౌహార్ద పరిస్థితి నెలకొల్పుకోవాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నది. గులాం నబీ ఆజాద్ చేత వరుసగా ప్రకటనలు చేయించడం ప్రాంతీయపార్టీలతో మాటలు కలిపేందుకే. సోనియా గాంధీ ప్రాంతీయ పార్టీలతో చర్చలకు ఉద్యుక్తులయినట్టు, టీఆర్ఎస్, వైసీపీ, బీజేడీ వంటి తట స్థ పక్షాలకు కూడా సందేశాలు పంపుతున్నట్టు తెలుస్తున్నది. ఎస్పీ, బీఎస్పీలతో చర్చలు జరిపే బాధ్యతను ఇద్దరు సీనియర్ నాయకులకు అప్పగించినట్టు తెలుస్తున్నది. ఎన్డీయేలో లేని అన్ని పక్షాలను కలుపుకొని పోవాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ నేతలు అంటున్నారు. తాము విజయం సాధించలేనప్పుడు కనీసం ప్రత్యర్థిని కట్టడి చేయడం రాజనీతి. గోవా, మరో రెండు ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాలు తెచ్చుకొని కూడా అధికారం బీజేపీకి అప్పగించడం విమర్శలకు దారితీసింది. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైంది. కర్ణాటక అసెం బ్లీ ఎన్నికలు జరిగినప్పుడు-అవసరమైతే జనతాదళ్ (ఎస్)కు మద్దతు ఇవ్వాలని ఫలితాలు వెలువడటానికి ముందే నిర్ణయానికి వచ్చింది. అప్పుడు ఏ మాత్రం ఆలస్యం చేసినా, మోదీ-అమిత్ షా కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వాన్ని ప్రతిష్ఠించేవారే. ఢిల్లీ పీఠం బీజేపీకి దక్కకుండా చేయడమే ఇప్పుడు కాంగ్రెస్ కోరుకునేది. రాజకీయ విశ్లేషకుల అంచనా ప్రకారం- ఈసారి ఎన్నికలలో ఏ ప్రభంజనమూ లేదు. ఈ ఎన్నికలలో జాతీయ పార్టీలను తట్టుకొని ప్రాంతీయ పార్టీలు బలంగా నిలిచాయి. 2009లో 116 సీట్లు గల బీజేపీ 2014లో బలాన్ని 282కు పెంచుకున్నది. బీజేపీకి అదనంగా పెరిగిన 166 సీట్లలో 162 కాంగ్రెస్ నుంచి పొందినవే. కాంగ్రెస్ సీట్లు 2009లో 206 కాగా 2014 నాటికి 44కు పడిపోయాయి. ఈ రెండు పార్టీలు పరస్పరం దెబ్బతీసుకోవలసిందే తప్ప ప్రాంతీయ కోటలను ఆక్రమించుకునే స్థితిలో లేవు. కాంగ్రెస్ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాలం ముగిసిన (1998) తర్వాత మళ్ళా 2014లో మోదీ ప్రభుత్వం ఏర్పడేవరకు మధ్యకాలంలో ప్రాంతీయపార్టీలు బలంగా మారాయి. వీటిమొత్తం ఓట్లు నలభై శాతం. తమిళనాడులో, ఏపీలో అధికారపక్షాలు బలహీనంగా ఉన్నందున మరో ప్రాంతీయ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపించారనీ అంచనా వేస్తున్నారు. ప్రాంతీయపార్టీలు అంతకంతకూ బలపడుతూ జాతీయ రాజకీయాలను శాసిస్తున్నాయి. అధికారంలో భాగస్వామ్యం పొందాయి. ఇప్పుడు డ్రైవర్ సీటు మాదే అంటున్నాయి. ఫలితాలు వెలువడేనాటికి అసలు విషయం తెలిసివస్తుంది.

## ఫ్యాన్ హుక్‌కు ఉరిపోసుకొని వ్యక్తి మృతి

గాజువాక: శ్రీనగర్ దిబ్బపాలెం ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ఫ్యాన్ హుక్‌కు ఉరిపోసుకొని మృతిచెందాడు. శనివారం తెల్లవారు జామున ఈ సంఘటన చోటు చేసుకుంది. గాజువాక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం......గాజువాక పోలీ స్టేషన్ పరిధిలో శ్రీనగర్ దిబ్బపాలెం ఆర్.హెచ్.కాలనీలో యల్.శ్రీనివాసరావు నివాసం ఉంటున్నాడు. సాయంత్రం భార్య భర్త శ్రీనివాసరావుకు ఫోన్ చేసిన సమాదానం రాకపోయేసరికి సమీపంలో ఉన్న అత్తగారికి ఫోన్ చేసి చెప్పడంతో శ్రీనివాస్ ఉంటున్న గదికి వెళ్లిచూడగా గది గడియ పెట్టి ఉండడంతో అనుమానం వచ్చి వెనుకవైపుగా వెళ్ళి చూడగా ఫ్యాన్ హుక్‌కు ఉరిపోసుకొని చనిపోయినట్లు గర్తించారు. దీంతో గాజువాక పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న గాజువాక పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం కెజిహెచ్‌కు తరలించారు. మృతుడు సుసైడ్ నోట్ కూడా రాసినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గాజువాక పోలీసులు తెలిపారు.

# సావిత్రి నగర్ లో ఘర్షణలు

### - 144 సెక్షన్ విధింపు - పలువురు పై కేసు నమోదు

యానం : యానం శివారు ప్రాంతమైన సావిత్రి నగర్ గ్రామంలో రెండు వర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణల నేపథ్యంలో పలువురికి తీవ్ర గాయాలు కావడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది దీంతో పరిపాలన అధికారి శివరాజ్ మీన శాంతిభద్రతల నేపథ్యంలో ఆ గ్రామంలో లో 144 సెక్షన్ విధించారు శుక్రవారం రాత్రి చోటు చేసుకున్న ఇరువర్గాల ఘర్షణ నేపథ్యంలో ఇరువర్గాలకు చెందిన వ్యక్తులపై నాన్ బెయిలబుల్ కేసులను ఎస్ పి రచనా సింగ్, సీఐ భక్తవత్సలం ఆధ్వర్యంలో పోలీసులు కేసులు నమోదు చేశారు రాత్రి నుండి పోలీసు పహార సావిత్రి నగర్ గ్రామంలో ఏర్పాటు చేశారు ఈ నెల 23న ఓట్ల లెక్కింపు ఉండటంతో 29 వరకు ఈ గ్రామంలో లో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది అన్నారు ఏప్రిల్ 18న జరిగిన ఎన్నికల నేపథ్యంలో లో సావిత్రి నగర్ గ్రామంలో ఏర్పడిన రెండు వర్గాల మధ్య ఘర్షణలు చినుకు చినుకు గాలివానలా ఘర్షణ లకు దారితీస్తాయి.

దీనికితోడు అదే గ్రామంలో బాలయ్య వివాహాన్ని సైల్డ్ లైన్ సిబ్బంది ఆపేయడంతో ఇరువర్గాల మధ్య చోటు చేసుకున్న సూటిపోటి మాటలు వివాదానికి దారితీశాయి.

దీంతో శుక్రవారం రాత్రి ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ లో రాళ్లు కర్రలతో కోట్టు కోవటం తో పలువురు కి తీవ్ర గాయపడ్డారు ఎవిదమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ం జూ. రచనా సింగ్ పరివేశనలో బారి బందోబస్తు ఏర్పాటు చేశారు

## చంద్రబాబునాయుడు నిరంకుశ వైఖరి విడనాడాలి



గాజువాక: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇసీ నిర్ణయంపై తన వైఖరిని మార్చుకోవాలని రాష్ట్ర వైకాపా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్డపూడి పరదేశి సూచించారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో అక్కడ జరిగిన పోలింగ్‌ను పరిశీలించి రీపోలింగ్‌కు ఇసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వటాన్ని చంద్రబాబు అడ్డుకోవడం దారుణమని దీనికి నిరసనగా గాజువాక 100 అడుగుల రోడ్డులో అంబేద్కర్ విగ్రహ వద్ద వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంధర్బంగా పరదేశి మాట్లాడుతూ దళితుల గ్రామాలలో దళితులను ఓట్లు వేయకుండా దళితుల ఓట్లు రిగ్గింగ్ చేసుకోవాడాన్ని ఎన్నికల కమీషన్ పరిశీలించి ఈనెల 19వ తేదీన రీపోలింగ్‌కు జిల్లా కలెక్టర్ ఇ.సి నిర్ణయం తీసుకున్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో తెదేపా అభ్యర్ధి రిగ్గింగ్‌కు పాల్పడితే దానికి ఒత్తాసు పలకడం దారుణమని అన్నారు. చంద్రబాబుకు దళితులంటే గౌరవంలేదని, అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెడతామని చెప్పి, కోట్లాది రుపాయలు నిధులు ఏర్పాటు చేసామని ప్రగల్భాలు పలికి, చివరకు నిదులను పక్కదోవ పట్టించారని ధ్వజమెత్తారు. ఇ.సి నిర్ణయం ప్రకారం తిరిగి జరుగున్న రీపోలింగ్ చంద్రబాబు మద్దతు పలకవలసిందిపోయి అడ్డుతగలడం దారుణమని మండిపడ్డారు. రానున్నది వైకాపా పాలన అని చంద్రబాబు ఆరాచకాలను బయటి పెట్టి ప్రజలముందు తెలియజేస్తామని అన్నారు. జగన్ పాలనతో రాష్ట్రం అన్నివిధాలుగా, ముఖ్యంగా దళితులకు తగిన న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రాజానరామారావు, మాటూరి శ్రీనివాసరావు, కె.ప్రభాకరరావు, కాకినాడ పెంటారావు, సౌకత్‌ఆలీ, గౌరుసు సత్యంరెడ్డి, గంట్యాడ అప్పలరాజు, చిక్కాల సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పెంటమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు



సింథియా: జింక్ ప్రధాన ద్వారం సమీపంలో ఉన్న హిమాచల్ నగర్ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పెంటబాంభ అమ్మవారికి గ్రామస్థులు శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. గత 16వ తేదీనుంచి అమ్మవారి ఉత్సవాలను శ్రీ పెంటమాంభ ఆలయ అభివృద్ధి సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ప్రత్యేక పూజలను ఆలయ అర్చకుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ సోమవారం అమ్మవారి ప్రధాన పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుంచే అమ్మవారి ఘటాలను పువీధులలో ఊరేగింపుగా తీసుకెళుతున్నామని, సాయంత్రం సాంస్కృతిక, నృత్య, సేవగరిడి, అర్కెష్ట్ర, నేలవేషాలు తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కృపకు పాత్రులుకాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నమ్మిఅచ్చియ్యమ్మ, చైర్మన్ నమ్మి గౌరీశ్వరరావు, ఆర్.అప్పలరాజు, ప్రతినిధులు కె.రాజేష్, జి.ఎస్.గురునాద్, ఎస్.రమణ, యన్.చిన్నారావు, జె.గంగాధర్,సంతోష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు భద్రత కల్పించాలి



గాజువాక: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కార్మికులకు భధ్రత కల్పించాలి ఉక్కు ఇంటక్ అధ్యక్షుడు గంధం వెంకటరావు నేతృత్వంలో యూనియన్ నాయకులు ఉక్కు ఇ.డి.(వర్క్స్) ఓ.ఆర్.రమణికు శనివారం వినతి పత్రాన్ని అందజేసారు. కార్యాలయంలో ఇ.డి ని కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్బంగా వెంకటరావు మాట్లాడుతూ గంగవరం పోర్టునుంచి స్టీల్‌ప్లాంట్ కోకో-ఓవేన్‌కు లారీల ద్వారా ముడు సరుకు తీసుకురావడం వలన అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, కన్వేయర్ బెల్ట్, వ్యాగన్ల ద్వారా తీసుకొస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. కార్మికులు భయాందోళన మధ్య ప్రయాణాలు సాగిస్తున్నారని, కార్మికులకు పూర్తిగా భద్రత కల్పించవలసిన అవసరము ఎంతైనా ఉందని, దీనిని యాజమాన్యం గుర్తించి న్యాయం జరిగేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ ప్రతినిధులు డి.సంపూర్ణం, బి.ఎన్.రాజు, ఎం.డి.రఫీ, బి.గోపాల్‌రావు, పి.వి.రమణమూర్తి, మంత్రి గోపినారాయణ, ఆర్.జగదీష్‌కుమార్, ఎన్.మహాలక్ష్మీనాయుడు, డి.మోహన్, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో హంగ్‌వచ్చే పరిస్థితిలేదు : లగడపాటి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో హంగ్ అసెంబ్లీ వచ్చే అవకాశం లేదని.. కచ్చితమైన మెజార్టీతోనే ప్రభుత్వం ఏర్పడుతుందని మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ అన్నారు. తెలుగు ప్రజలు ఎప్పుడూ స్పష్టమైన తీర్పే ఇచ్చారని, గజిబిజిగా తీర్పు ఇవ్వలేదన్నారు. శనివారం సాయంత్రం ఆయన విజయవాడలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. మెగాస్టార్ చిరంజీవి సోదరుడు పవన్ కల్యాణ్ కచ్చితంగా అసెంబ్లీలో అడుగుపెడతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా కేంద్రంతోనూ ప్రజల భవిష్యత్తు ముడిపడి ఉన్నందున సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఎలా వస్తాయోనని ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారని చెప్పారు. రాజధాని నిర్మాణం, ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు.. కేంద్రం, రాష్ట్ర సహకారంతోనే సాధ్యమన్న ప్రత్యేక దృష్టితో ప్రజలు ఈ ఎన్నికల్ని చూస్తున్నారన్నారు.

ప్రవాసాంధ్రుల్లోనూ ఫలితాలపై ఉత్కంఠ

ఈ నెల 23న స్పష్టంగా ఫలితాలు తెలుస్తాయి. రేపు చివరి దశ ఎన్నికల తర్వాత అనేక ఎగ్జిట్‌పోల్స్, సర్వేలు ప్రజల ముందుకు రాబోతున్నాయి. నేను విదేశీ పర్యటనకు వెళ్లిన సందర్భంలో అక్కడి ప్రవాసాంధ్రులతోనూ మాట్లాడా. వారు కూడా మనకంటే ఎక్కువ ఆసక్తితో రాష్ట్రంలోని ఫలితాలపై ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. మనం కోరుకోకుండానే రాష్ట్రం ఏర్పడింది.. రాజధాని, నిధులు లేవు. ఆనాడు పాండవులు ఖాండవ వనాన్ని ఇంద్రప్రస్థగా మార్చుకున్నారు. అలనాటి మయ సభలాంటి అసెంబ్లీ భవనం అమరావతిలో రాబోతోంది. అందరూ అసూయపడేలా మన రాజధాని అభివృద్ధిలోకి వస్తుంది. మన రాజధాని కోసం రైతులు త్యాగం చేశారు. ప్రతి ఒక్కరూ రాజధానిపై ఆసక్తితో చూస్తున్నారు అన్నారు.

***రేపు సాయంత్రం సంఖ్య చెబుతా!***

ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ప్రత్యేక హోదాపై దృష్టిసారించాయి. కేంద్రంలో రాష్ట్రానికి అనుకూలంగా ఉండే ప్రభుత్వం వస్తే ఇబ్బందే లేదు. అనుకూలంగా లేని ప్రభుత్వం వస్తే మాత్రం పోరాటం తప్పదు. రాజకీయాలకు నేను దూరంగా ఉన్నా ప్రజలనాడి తెలుసుకోవడం నాకు ఆసక్తి. తెలంగాణలో నేను చెప్పిన దానికి వ్యతిరేక ఫలితం వచ్చింది. అన్నిసార్లు సరైన ఫలితం రావాలని ఏమీలేదు. నాకే పార్టీతోనూ అనుబంధంలేదు. ప్రజానాడి తెలుసుకుని రేపు సంఖ్య చెప్పబోతున్నా. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలపై రేపు సాయంత్రం 6గంటలకు తిరుపతిలో చెబుతాను. ప్రధానంగా మూడు పార్టీలే రాష్ట్రంలో పోటీలో ఉన్నాయి. పాలక పక్షం, ప్రతిపక్షం కలిసి వెళ్లాలనేది నా భావన. నేను చెప్పబోయే ఫలితాలు రాజకీయ కోణంలో చూడొద్దు. నేను చెప్పబోయే ఫలితాలు నా ఇష్టానుసారంతో చేసినవిగా భావించాలి అని అన్నారు.

***చిరంజీవి కంటే పవన్‌కు తక్కువే!***

తెలంగాణ మిగులు బడ్జెట్ ఉన్న ప్రాంతం. అందుకే అక్కడి ప్రజలు కారు ఎన్నుకున్నారు. ఏపీ లోటు బడ్జెట్ ప్రాంతం గనక ప్రజలకు సైకిల్ మార్గమైంది. ఇరు ప్రాంత ప్రజలు వారి ఆలోచనలకు అనుగుణంగా కావాల్సిన వాహనం ఎక్కారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కచ్చితంగా అసెంబ్లీలో అడుగు పెడతారు. గతంలో మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం సాధించిన సీట్ల కంటే కొద్దిగా తక్కువగానే జనసేనకు వస్తాయి అని అభిప్రాయపడ్డారు.

## కవి సమయం

### ఓ మహిళా...

మానవజాతి మనుగడకు మూలాధారమై
మాతృమూర్తిగా అలరించి...
మానవజాతికే మహోన్నత విలువలు నేర్పి
త్యాగాలకు మారుపేరుగా...
యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతా:
అని పూజింపబడి
ఋగ్వేద కాలంనాటి
మైత్రేయి, గార్గి,
పతంజలి, కాత్యాయని లాంటి
నారీమణులు మహిళాశక్తిని
లోకానికి తెలియజేసి
అనాగరిక సతీసహగమనం,
బాల్య వివాహాలను ఛేదించి
దేవదాశి వ్యవస్థను రూపుమాపి,
లక్ష్మీభాయి, సావిత్రిభాయి పూలే,
రాణి రుద్రమదేవి, వీరవనితలు
శక్తికి ప్రతి రూపాలుగా ఎదిగి
మహిళ అబల కాదు సబల అని ఎలుగెత్తి
నవనాగరిక కాలంలో
రాజ్యాలు ఏలి, దేశాన్ని పాలించి,
ప్రపంచానే శాసించి
భూమండలం దాటి
అంతరిక్షంలో అడుగెడి
మహిళా శక్తిని
మహోన్నత శక్తిగా మలచిన
ఓ మహిళా... నీకు వందనం.

... కవిత రచన
ఆర్.శంకర్

# పంచాంగం

మాసం : వైశాఖ తిథి : బ॥ పాడ్యమి రా.2.03; అనూరాధ రా.2.43; ఉ.వ.6.42ల 8.18.

ఆదివారం 19-05-2019

**మేషం** : కొంత మంది సూటిపోటి మాటలు పడటం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. **వృషభం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. అకాల భోజనం, ప్రశాం తత లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు. **మిథునం** :మీరు చేసే పనులకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యులకు బహుమతులను అందజేస్తారు. రాబోయే కాలంలో ఖర్చులు, అవసరాలు మరింత పెరిగేం దుకు ఆస్కారం ఉంది. నిరుద్యోగులకు ఉపాధి పథకాలు సంతృప్తికరంగా సాగుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండటం మచిది. **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహు మతులను అందజేస్తారు. మధ్యవర్తిత్వం వహించుట వల్ల ఇబ్బందులను ఎదుర్కొం టారు. మీలోని శక్తిసామర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు. **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయం లోనూ ఓర్పు, లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరి చయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యోగస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. **కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అనుకూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది. **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. చేతి వృత్తి వ్యాపారులకు లాభదాయకం. రాజకీయ రంగాల వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. మిత్రుల కారణంగా మీ కార్యక్రమాలు మార్చుకోవలసి వస్తుంది. బంధువుల రాక వల్ల ఖర్చులు అధికమవుతాయి. **ధనుస్సు** : వ్యాపారాల్లో నూతన భాగస్వాములను చేర్చు కునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. విద్యా ర్థుల ఆలో చనలు పక్కదారి పట్టే ఆస్కారం ఉంది. దైవ కార్య క్రమాలకు కుటుం బీకులతో ఉల్లాసంగా గడుపుతారు. **మకరం** :విలాస వస్తువులు అమర్చు కోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యంతరరాలెదుర్కోవలసి వస్తుంది. **కుంభం** :చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. మీ జీవిత భాగస్వామి సలహా తీసుకోవడం శ్రేయస్కరం. **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టు కోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను Minimum 7 days క్లాసిఫైడ్స్ సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## బిల్లులులేక మినీ "గో"కులం
# లబ్ధిదారులు ఇక్కట్లు



అనంతగిరి: మండలంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో 19 మినీ గో కులం షెడ్లు మంజూరై, రైతులు వాటిని నిర్మాణంపూర్తి చేసి మూడు నెలలు కావస్తున్నా ఇప్పటికీ బిల్లులు మంజూరు కాలేదు అని లబ్ధిదారులు వాప్ అవుతున్నారు.అయితే వివరాల్లోకి వెళితే ఒక్కొక్క మినీ గోకులం షెడ్లునిమిత్తం రైతుల నుండి పదివేల రూపాయలు డిపాజిట్ చేస్తూ షెడ్ల నిర్మాణానికి లక్ష రూపాయలు బయట అప్పు చేసి నిర్మాణం చేపట్టి ముడునెలలు కావస్తున్నా ఇప్పటికి బిల్లు చెల్లించక పోవడంతో అప్పు వడ్డీ కట్టుకోలేని దుస్థితి ఏర్పడిందని పాపం పెరిగినట్లు అప్పు పై వడ్డీ చక్రవడ్డీలు కట్టుకో లేక పోతున్నాం అని ఎస్ రాజు, పి, అప్పలరాజుల తో పాటు పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సత్వరమే ఉన్నతాధికారులు స్పందించి బిల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఇగ్నో అడ్మిషన్లు ప్రారంభం

**జూలై 2019 నుండి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికి ప్రవేశాలు**
**సర్టిఫికేట్ కోర్సులలో ప్రవేశాలకు చివరి తేదీ జూలై 15, 2019.**
**డిప్లొమా, డిగ్రీ, పి.జి. కోర్సులకు చివరితేదీ జూలై 31, 2019**
**ఆన్‌లైన్ విధానం ద్వారానే అడ్మిషన్లు**

విశాఖపట్నం : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యా లయం (ఇగ్నో) జూలై 2019 కి గాను అందించే అన్ని సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ, పి.జి. కోర్సులలో ప్రవేశాలకి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. సర్టిఫికేట్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించడానికి ఆఖరు తేదీ 15.07.20109. డిప్లొమా మొదలు కుని, పి.జి.డిప్లొమా, డిగ్రీ, పి.జి. కోర్సులలో ప్రవేశాలకు చివరితేదీ 31.07.2019. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో అనగా ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా మరియు యానాం లలో నివసించే అభ్యర్థులుఆన్‌లైన్ విధానంలో కింద ఇవ్వబడిన లింక్ క్లిక్ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.https://onlineadmission.ignou.ac.in/admission/ ప్రవేశ పరీక్ష లేకుండా డిగ్రీ పాసైన ఎవరైనా చేయదగిన మేనేజ్‌మెంట్ డిప్లొమాలు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. వీటి ప్రవేశాలు ఆఫ్‌లైన్‌లో ఇవ్వబడతాయి. వీటి కోసం విశాఖపట్నంలోని ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని గానీ, దిగువ ఇవ్వబడిన వివిధ కళాశాలల్లో ఉన్న ఇగ్నో అధ్యయన కేంద్రాలను గానీ సంప్రదించాలి.

వివరాల కోసం : ఉషోదయ జంక్షన్, ఎర్ర్విని కాలనీ లో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని 0891-2511200/300 ఫోన్‌నంబర్స్ ద్వారా సంప్రదించవచ్చు లేదా 1) డా. ఎల్. బుల్లయ్య కాలేజీ-విశాఖపట్నం, ఫో: 0891-2746293,2) ఐడియల్ కాలేజీ-కాకినాడ, ఫో: 0884-2358515, 3) ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల-రాజమండ్రి, ఫో: 0883-2433002,4) SKBR కాలేజీ-అమలాపురం, ఫో: 8328308328, 5) MVR కాలేజీ-గాజువాక, ఫో: 0891-2512891, 6) M.R.P.G. కాలేజీ-విజయనగరం, ఫో: 9440999986, 7) SGCSR కాలేజీ-రాజాం, ఫో: 9491816025 మరియు 8) NR కాలేజీ-భీమవరం, ఫో: 9866624444 అధ్యయన కేంద్రాలను సంప్రదించవచ్చులేదా ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రాన్ని rcvisakhapatnamignou.ac.in ఈ మెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

# యాత్రికుల బస్సు బ్రేక్స్ ఫెయిల్
## తృటిలో తప్పిన భారీ ప్రమాదం



సింహాచలం : అప్పన్నకి రెండవ విడత చందన సమర్పణ పైగా శనివారం భక్తులతో కిటకిటలాడుతూ రద్దీగా ఉన్న సింహాచలం జంక్షన్ లో ఓ ప్రైవేట్ బస్సు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో, అప్పన్న భక్తులకు తృటిలో భారీ ప్రమాదం తప్పింది. తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రేషన్ తో ఓ యాత్రికుల బస్సు కొండపైనుండి క్రిందకు దిగి,సింహాచలం జంక్షన్ దగ్గరకు వచ్చేసరికి హఠాత్తుగా బ్రేక్ పనిచేయకపోవడంతో పుష్కరిణి చెరువు కు వెళ్లే మార్గం వైపు పల్లంగా ఉండటంతో అక్కడ గల షాపింగ్ కాంప్లెక్స్ వైపు దూసుకు వచ్చింది. డ్రైవర్ బస్సులో గల ప్రయాణికులు హాహాకారాలు చేస్తూ, గట్టిగా అరవటంతో అప్రమత్తమైన, స్థానికులు, భక్తులు తలో దిక్కుకూ పరిగెట్టి ప్రాణాలు దక్కించుకున్నారు.

బస్సు వేగంగా దూసుకువచ్చి లక్ష్మీ మెడికల్స్ షాపును గుద్దుకొని నిలిచిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అప్పన్న తమను కాపాడాడంటూ దేవుడి కి కృత జ్ఞతలు తెలుపుకున్నారు.వెంటనే రంగంలోకి దిగిన గోపాలపట్నం ట్రాఫిక్ పోలీసులు,అక్కడి పరిస్థితి చక్కదిద్ది దర్యాప్తు చేయగా, ఆర్.టి.ఏ అధికారుల నిర్లక్ష్యం గానే ఇటువంటి బస్సులను క్షుణ్ణంగా తనిఖీలు చేయకుండా ఫిట్నెస్ లు ఇవ్వడమే కారణమని తెలుస్తోంది. ఏదీ ఏమైనా వైశాఖ పౌర్ణమి పర్వదినం కావడం,వేల మంది భక్తులు సంచరించే ప్రదేశంలో పెద్ద ప్రమాదం నుండి అందరినీ సింహాద్రి అప్పన్నే కాపాడాడు.

# కనుమరగు అవుతున్న హోటళ్ళు

పెద్దాపురం : వేగంగా మారుతున్న కాలమాన పరిస్థితులకు అను కూలంగా, ప్రజలకు దినచర్యలో కావలసిన సరుకులు, ఆహార పదార్థాలు, తక్షణం అందుబాటులోకి రావడంతో పెద్దాపురం పట్టణంలో, ప్రముఖ హోటళ్ళు మూతపడే పరిస్థితి ఏర్పడింది.

పట్టణం విపరీతంగా పెరిగిపోవడంతో ప్రతి సెంటరులోను చిన్న బడ్డీ దుకాణంలో ఇడ్లీ, పూరీ, పెసరట్టు, దోసె, కాఫీ, టీ మొదలగు ఆహారపదార్థాలు అన్ని వేళల అందుబాటులోకి వచ్చినవి. వీనితో పాటు కూరలు, సాంబారు, పెరుగు కూడ ప్యాకెట్లతో అమ్మకానికి సిద్ధం కావడంతో, పగలంతా శ్రమించే వారు, ఇంటికి తమకు కావలసిన వంటకాలను తీసుకుని వెళ్ళడం నిత్యం జరుగుచున్నది.

హోటళ్ళలో టిఫిన్‌లకు బడ్డీ కొట్లపై అమ్మే టిఫిన్లకు ఖరీదులో 50శాతం తేడా వుండడంతో కళ్ళ ముందు వేడి వేడి పదార్థాలు అందించడంతో కూర్చోడానికి అవకాశం లేకపోయిన సమయం వృధా కాకుండా, అక్కడే నిలబడి బడ్డీ కొట్టు టిఫిన్లు తిని వెళు తున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, కాలేజీ విద్యార్థులకు ఈ బడ్డీ కొట్ల టిఫిన్లు, వంటకాలు చాలా అందుబాటులో వుండడంతో, ప్రతీ వారు బడ్డీ కొట్ల టిఫిన్లకు ఆకర్షితులవుతున్నారు.

## బడ్డీ దుకాణాల టిఫిన్లకే ప్రాధాన్యం

ఈ నేపథ్యంలో పెద్దాపురం పట్టణంలో పూర్వ కాలం నుండి పేరుగాంచిన హోటళ్ళు పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారినది. ఒకవేళ హోటల్ పై గల మంచి పేరు దృష్ట్యా, పట్టుదలగా నడపడానికి ప్రయత్నించిన, హోటల్‌లో రేట్లు అధికంగా వుండడం, పనివారు దొరకకపోవడం, ఒకవేళ పనివారు దొరికిన వారి దినసరి భత్యం అధికంగా వుండడంతో పెద్దాపురంలో పాత హోటళ్ళ యజ మానులు హోటళ్ళు అద్దెకు ఇచ్చి తప్పుకుంటున్నారు. కొత్తగా వచ్చిన యజమానులు హోటల్స్‌ను నడపలేక సతమతం అవు తున్నారు. దీనికి తోడు హోటళ్ళు, తినుబండరాలపై ఫుడ్ కంట్రోల్ అధి.కారులు తనిఖీలు లేకపోవడంతో పట్టణంలో విచ్చలవిడిగా ఆహార పదార్థాల అమ్మకాలు అధికంగా పెరగడంతో, పురపాలక సంఘం, ఆహార భద్రత, నియంత్రణ అధికారుల నిర్లక్ష్యం కని పిస్తున్నది. ఒకవైపు డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణ చర్యలు తీసు కుంటామని చెబుతున్న అధికారులు, పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## పదవతరగతిలో
# శ్రీ గిరీషాస్ చైతన్య విద్యార్థుల విజయకేతనం



కంచరపాలెం : కంచరపాలెం జాతీయ రహదారిని ఆనుకుని వున్న గిరీషాస్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు పదోవతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ స్కూల్లో చదివిన ఆరుగురు విద్యార్థులు బి.ప్రవల్లికదేవి, ఎ.జి.భవానీ గణేష్, పి.గణేష్, కె.మోహన్, ఎం.హర్షవర్ధన్, ఎస్.అరుణ్‌కుమార్ పబ్లిక్ పరీక్షల్లో పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధిం చారు. 9.8గ్రేడ్‌తో 2, 9.7 గ్రేడ్‌తో 7గురు, 9.3గ్రేడ్‌తో 5గురు, 9.2 గ్రేడ్‌తో2, 9.0గ్రేడ్‌తో ఒకరు, 36మంది తండ్రి లేని విద్యా ర్థులకు ఉచితంగా విద్యను అంది స్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ జోగి సోమశేఖర్ అన్నారు. ప్రతిభ చూపిన ఆరు గురు విద్యార్థులకు పేదలు కావడంతో ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.60 వేలు నగదు పారితోషకాన్ని త్వరలో డీఈవో లింగేశ్వరరెడ్డి సమక్షంలో అందించనున్నట్లు పేర్కొన్నారు.



# 18వ వార్డులో వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు పర్యటన



భీమునిపట్నం : భీమిలి 18వ వార్డు గొల్లవీధిలో స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు శనివారం వైఎస్సార్‌సీపీ యువజన నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు సమస్యలను తెలియపరిచినట్లయిన అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రధాన సమస్యలుగా బోర్లు పనిచేయక, నీరు లేక ఎదు ర్కొంటున్న చాలా ఇబ్బందులు పడుతున్నట్లు, అదేవిధంగా కాలువలలో చెత్త ఉండి ఇబ్బందులు పడుతున్నామనీ, మరుగుదొడ్లు లేక మహిళలు చాలా ఇబ్బందులు పడు తున్నారనీ తదితర సమస్యలను తెలిపారు. ఈ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం నకు కృషి చేస్తామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు శిల్ల వంశీకృష్ణ రెడ్డి,ఆర్. ప్రభాకర్ నాయుడు, భాకి చంద్రశేఖర్ రెడ్డి,చెన్న అశోక్, సుమన్,హరీష్, బర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ కొరియన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో
# ఉచిత వేసవి కరాటే శిక్షణా తరగతులు



భీమునిపట్నం : ఇండియన్ కొరియన్ కరాటే అసోసి యేషన్ ఆధ్వర్యంలో జివిఎంసి ఉచిత కరాటే శిక్షణ తర గతులు భీమిలి జోనల్ కమీషనర్ సి.హెచ్. గోవిందరావు ప్రారం భించారు. అసోసియేషన్ చీఫ్ కోచ్ ఎం.వెంకటరమణ యాదవ్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులు మే 31వరకూ ఉద`యం 6నుంచి 7.30 వరకూ నిర్వహించనున్నట్లు అసోషియేషన్ చీఫ్ కోచ్ ఎం.వెంకటరమణ చెప్పారు.ఈ శిక్షణా శిబిరాలు భీమిలి కేంబ్రిడ్జ్ స్కూల్, గాయత్రి గుడి వద్ద నోవస్ లేఅవుట్, గొల్లలపాలెం జివిఎంసి ప్రైమరీ స్కూల్‌లో, బ్యాంక్ కాలనీ జెజె ఫవర్ జిమ్ లో,అదేవిధంగా సంగివలస మూడు అమ్మవార్ల గుడి ఎదురు అనిట్స్ బస్ స్టాప్ వెనుక ఈ శిక్షణా శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఆసక్తి గల 5నుంచి14ఏళ్ళ వయసు ఉన్న పిల్లలు ఈ శిక్షణ తరగతులకు హాజరయ్యారు.

# ఘనంగా గౌతమబుద్ధిని 2563వ జయంతి



భీమునిపట్నం : గౌతమ బుద్ధుని 2563 జయంతి ని పురస్క రించుకుని ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో, ఆదర్శ ప్రేమీ మండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు అధ్యక్షతన స్థానిక బీచ్ వద్ద ఉన్న గౌతమ బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో స్థిరస్థాయిలో నిలిచి పోయే మహానుభావులందరి విశేషాలను వ్యాసరచన పోటీల ద్వారా తెలుసు కోగలుగు తున్నామనీ అన్నారు. బుద్ధుడు బాల్యం నుంచే ఆధ్యాత్మిక ఆలోచన కలిగి ఉండేవారనీ చెప్పారు. గౌతమ బుద్ధుడు ని చిన్నతనంలో సిద్ధార్థ్ గౌతమి తరువాత గౌతమ బుద్ధుడు గా పేరు వచ్చినట్లు తెలిపారు. అనంతరం ఇలాంటి మహాను భావు లందరి గురించి వ్యాసరచన రూపంలో పిల్లల ద్వారా తెలియ పరుస్తున్న కృష్ణారావుకు ధన్య వాదాలు తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలో గౌతమ బుద్ధుని జీవితవిశేషాలపై తెలుగు, హిందీ భాషలలో స్థానిక పండిట్ నెహ్రూ జీవీఎంసీ ఉన్నత పాఠ శాలలో 70మంది విద్యార్థినీ, విద్యార్థులలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులను ముఖ్య అతిధి చేతుల మీదుగా బహు కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపిల్లి యోగీ శ్వరరావు, అప్పికొండ నూక రాజు, కొక్కిరి అప్పన్న, గండి బోయిన పోలిరాజు, గూడపు రాజు,బర్ల రాయులు, లైబ్రరియన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ బెంచీలు అందజేసిన లెక్కల ఎన్ఆర్ఐ ఫౌండేషన్



నాతవరం : లెక్కల ఎన్ఆర్ఐ పౌండేషన్ ఆధ్వ ర్యంలో నాతవరం తహశీల్దార్ కార్యా లయ ఆవరణలో కూర్చోవడానికి వీలుగా ఉండేందుకు నాలుగు సిమెంట్ బెంచీలు శనివారం అందజేశారు. ఎన్ఆర్ఐ పౌండేషన్ అధినేత లెక్కల వెంకటేశ్వరరావు తల్లిదండ్రు లైన లెక్కల సన్యాసినాయుడు, సుబ్బలక్ష్మి (చెర్లోపాలెం ఎంపిటిసి) చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో మండల పరిషత్ కార్యా లయం వద్ద నాలుగు బెంచీలు, పిహెచ్‌సి వద్ద నాలుగు బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో మండల సర్వేయర్ సత్యనారాయణ, విఆర్ఒ ఎం.వీర్రాజు, సుబ్రహ్మన్యం, మూర్తి, అప్పారావు పాల్గొన్నారు.

# అదుపు తప్పి బైకు బోల్తా
## - ఒకరు మృతి - మరోకరికి గాయాలు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడ ఎమ్అర్ఒ అఫీసు నుండి లంకెలపాలెం వెళ్ళే దారిలో మొదటి మలుపువద్ద Ap31BQ 5260 నెంబర్ గల బండిపై వెళ్తున్న ఇద్దరుయువకులు అదుపుతప్పి రోడ్ రోడ్డు ప్రక్కన ఉన్న తుప్పలు మధ్యపడి రాముండా (24) జిజోరి (23) పడి పోయారు. వారికి తీవ్రగాయాలు అయ్యాయి. కావడంతో అనకాపల్లి ఎన్టీఅర్ హస్పటిల్‌కి తరిలించారు. రాముండా అనే వ్యక్తి మృతి చెందగా మరోక వ్యక్తిని విశాఖపట్నంో కేర్ హస్పిటల్‌కి తరిలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దర్శకుడు వంశీకృష్ణ సందడి



భీమునిపట్నం : రక్ష, జక్కన్న సినిమాలు తీసిన ఆకెళ్ళ వంశీకృష్ణ స్థానిక తొట్లకొండ పై సందడి చేశారు. పర్యాటక ప్రాంతంలో ఆయన పర్యటించారు. అక్కడ పరిసరాలు చూసి ఆయన ముగ్ధుడయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన విలేకరులు తో ఆయన మాట్లాడుతూ త్వరలో ఒక సినిమా తీయనున్నట్లు తెలిపారు. అయితే ఈ ప్రదేశం అందుకు అనుకూలంగా ఉంటుందని పరిశీలించినట్లు తెలిపారు. విశాఖ పట్టణంలో ఈ ప్రాంతాల్లో సినిమాలు తీయడానికి అనుకూలంగా ఉంటాయని అన్నారు. విశాఖ అంటే తనకు చాలా ఇష్టమైన ప్రదేశమనీ తెలిపారు.

## నేడు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అన్నవరం రాక

అన్నవర : తూ.గో.జిల్లా : రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ(భూమి మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ)డాక్టర్ మన్మోహన్ సింగ్ నేడు సాయంత్రం అన్నవరం చేరు కుంటారు. నేడు సింహాచలం నుండి బయలుదేరి అన్నవరం చేరుకుని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వ ర్యంలో జరుగుచున్న స్వామివారి దివ్య కల్యాణోత్సవాల్లో భాగంగా చివరిరోజు స్వామివారి పుష్పయాగ మహోత్సవంలో పాల్గొని, రాత్రికి బస చేస్తారు.20వ తేదీ అన్నవరం లో బయలుదేరి రాజమండ్రిలో జరుగు పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పాల్గొనబోయే కార్యక్రమంలో ఎటువంటి లోటుపాట్లు రానీయకుండా.. కనపడకుండా దేవస్థానం ఈఓ ఎమ్.వి.సురేష్ బాబు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

## పెరటిలో అరుదైన మందారం



యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీలో కొత్తపాలెం గ్రామంలో ఆడారి జోగేశ్వరరావు ఇంటి ముందు గల పెరటిలో ఎర్ర మంధారం ముక్కకు బిన్నంగా నాలుగు రేఖలలో రెండు రేఖలు తెలుపు రంగు రెండు రేఖలు ఎరుపు రంగులలో పుష్పంచడంతో ఇది గమనించిన స్థానికులు విచిత్రంగా చూస్తున్నారు.

## శ్రీ భూసమేత వెంకటేశ్వరస్వామివారి దేవాలయం కూల్చివేత పై

# మద్రాసు హైకోర్టు స్టే

రెడ్డిరాజుల కాలంలో నిర్మించిన శ్రీ భూసమేత వెంకటేశ్వరస్వామివారి దేవాలయం పునర్ నిర్మాణం పేరుతో మద్రాసు హైకోర్టులో గుడి కూల్చివేత పై స్టే విధించియున్నదని తెలిసి కూడా, ది. 16.05.2019న కేసు హైకోర్టులో ఉన్నా, ఎలక్షన్ కోడ్ ఉన్నా, వాటని పరిగణనలోనికి తీసుకోకుండా అధికార బలంతో గుడిని ఏటెండర్లు పిలువకుండా హుటాహుటిన గుడిని పగలకొట్టడానికి పని ప్రారంభించారు. తమ అధికార బలంతో శ్రీవెంకటేశ్వరస్వామి వారి గుడిని కూల్చివేయుటకు గల కారణాలను దేవస్థాన కమిటీ వారు వివరణ ఇవ్వవలసిందిగా సుంకర కార్తీక్ డిమాండ్ చేసారు. అదే విధంగా భక్తులు దాని ఆంతర్యం గ్రహించవలసిందిగా కోరారు.

ఈదేవాలయం పునర్మిర్మాణము పేరుతో ఒక వ్యక్తి తన స్వార్ధముతో అతని యొక్క పేరు ప్రఖ్యాతులు మరియు ప్రాబల్యం పెంచుకోవడానికి ఎంతో చరిత్ర గల మీసాల వెంకటేశ్వరస్వామి వారి దేవాలయాన్ని వాడుకోవడం చాలా బాధాకరం. గతంలో కొందరు హిందూ దేవాలయాలను ధ్వంసం చేసేవారు. విగ్రహాలు పగలకొట్టడం, విలువైన వస్తువులు దోచుకుపోయేవారు. అందులో భాగంగానే యానాం వెంకటేశ్వరస్వామి వారి విగ్రహం వెనుక ఒక కందకం ఉండేది, ఆకందకాన్ని విగ్రహం యొక్క విలువైన ఆభరణాలు దాచుకోవడానికి వీలుగా త్రవ్వారు. కాలక్రమేణా సురక్షిత వాతావరణం ఏర్పడ్డాక కుంచం రత్తమ్మ అనే భక్తురాలి ఆర్థిక సహాయంతో కందకాన్ని మూసివేసినారు. మరల ఇపుడు , ఆకందకంలో ఉన్న గుప్త నిధుల కొరకై మరియు కేంద్ర పర్యాటక శాఖ వారు ఇచ్చే నిధులు దోచుకోవడానికి వారి యొక్క జేబులు నింపుకోవడానికి శ్రీ భూసమేత వెంకటేశ్వరస్వామివారిని కీలు బొమ్మగా వాడుకొంటున్నారు. కేంద్రానికి గుడి శిధిలావస్థలో ఉందని తప్పుడు నివేదిక సమర్పించి 5కోట్ల 45 లక్షలు మంజూరు చేయించడం జరిగింది. భక్తుల నడకదారికి 1 కోటి 60 లక్షల రూపాయలు, మల్టీ పర్పస్ హాలు కొరకు 2కోట్ల 50 లక్షలు, సమచార కేంద్రం, సామాను భద్రపరచుగది, మరుగు దొడ్లుకు 75 లక్షల రూపాయలు, గుడి ప్రాంగణము అభివృద్ధికై 50 లక్షలు, మంచినీరు, చెత్తబుట్టలు, భక్తులు కూర్చోను బల్లలకు 10 లక్షలు ఖర్చు చేయనున్నారు. విచిత్రం ఏమనగా ఇందులో వెంకటేశ్వరస్వామి గుడికి ఒక్క రూపాయి కేటాయించడం జరగలేదు. గుడి పేరుచెప్పి డబ్బు దండుకోవడం మొదలు పెట్టారు. గుడి కమిటీ వారికి, పర్యాటక శాఖ మంత్రివర్యులకు 170 సం క్రితం కట్టిన చర్చి చారిత్రక కట్టడం గా కనబడింది. కానీ 650 సంల క్రితం రెడ్డిరాజులు కట్టిన గుడి చారిత్రక కట్టడంగా పర్యాటక శాఖామంత్రివర్యులుకు కనపడకపోవడం చాలా భాదకరం, మేము చారిత్రక కట్టడాలను, భక్తుల మనోభావాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో హైకోర్టును ఆశ్రయించియున్నాము.

## మానవ హక్కుల ఉల్లంఘనలో

## ఆంధ్రప్రదేశ్ ప్రధమ స్థానం : రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌ప్రసాద్



యలమంచిలి : దేశ వ్యాప్తంగా మానవ హక్కులు పరిక్షనలో కెంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తు ప్రాదాన్యత ఇవ్వలేదని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి స్యామ్ ప్రసాద్ అన్నారు. శనివారం యలమంచిలిలో రాష్ట్ర మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షులు కస్పా నర్శింహం నివాసంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో స్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ నేడు ముఖ్యమంత్రి పాలను బ్రస్టు పట్టించి లక్షలాది మంది ప్రజల నివాసహక్కు, ఆహారహక్కు, ఆరోగ్యహక్కులను స్వాలాబాలకోసం నిర్లక్ష్యం చేసారని అరోపించారు. గతంలో ఎంతో భాద్యతా యుత్తంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ పనిచేసిందని మోడి ప్రదాని అయ్యక జాతీయ హక్కుల కమిషన్ ఆధికారులకు కుదించి సభ్యుల నీయమకం సక్రమంగా జరపలేదుని అన్నారు. ప్రతిదినం వేలాది పిర్యాదులు యన్.హెచ్.అర్.సిలో నమోదు అవుతున్నాయని కాని వాటిని విచారించి భాద్యతలకు ఉపసమనం, న్యాయం చేయలసిన కమిషన్ పూర్తి స్థాయిలో లేదని నలుగురు సభ్యులతో కేవలం చైర్ పర్సన్ ఒక నాన్ - జుడిషియల్ సభ్యురాలు మాత్రమే ఉన్నారని శ్యామ్ ప్రసాద్ అన్నారు. ఇక చంద్రబాబు నాయుడు గతంలో 1995-2004లో గల 2014లో ముఖ్యమంత్రిగా మానవహక్కుల పరిరక్షణకు ఎప్పుడూ ప్రాధాన్యమివ్వలేదని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అరోపించారు. డా॥ వై.ఎస్.రాజశేఖరెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మానవ హక్కుల కమిషన్ అదేవిధంగా సమాచార హక్కు కమిషన్ ఏర్పాటు చేసేరని అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 షెడ్యూల్ 10లో పేర్కొన్న సంస్థలను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలు విభజించుకోవాలని కాని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల ముఖ్య మంత్రుల స్వార్ధానికి ఈ షెడ్యూల్‌లో ఉన్న మానవ హక్కుల కమిషన్‌తో పాటు ఇతర ప్రాధాన్న సంస్థలను సమాధి చేశారని అన్నారు. న్యాయ స్టానాల ఆదేశాలతో అయిష్టంగా అతికష్టంగా సమాచార హక్కు కమిషన్ లను రెండు రాష్ట్రాలలో అరకొరగా ఏర్పాటు చేశారని ఆరోపించారు. రాజకీయ పపునరావాస కేంద్రాలుగా అణగి మణగి బానిసలుగా సేవ చేసినవారికి ఈ సంస్థలలో నియమించుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వోద్యోగుల ప్రజా ప్రతినిధుల అవినీతిని నియంత్రించే లోకాయుక్తను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశానరి శ్యాంప్రసాద్ అన్నారు.

అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఏ. నరిసింహం మాట్లాడుతూ మానవహక్కుల ఉల్లంఘనలతో బాధితులవుతున్న వారి హక్కులను అణచివేయడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు పోటి పడ్డారని, ప్రధాని నరేంద్ర మోడి అధికార దాహంతో తన పాలన అంతా ప్రచారానికి ధనవంతులను కాపాడటానికి శ్రమించారని నరిసింహం అన్నారు. రాష్ట్రంలో ఏర్పడుతున్న కొత్త ప్రభుత్వం మానవతా దృక్పదంతో పాలనా కొనసాగించాలని ప్రజలకు అందుబాటులో వైద్య, నివాస, విధ్య, త్రాగు నీరు, పర్యావరణంతో పాటు కాలుష్య నివారణ, నగరాలలో పట్టణాలలో భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నిటికంటే ముఖ్యంగా పౌరుల జీవించే హక్కుకు ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా పదవి స్వీకారం చేయనున్న ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేస్తామని నరిసింహం అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ఎమ్.ఎస్. చౌరి, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్‌సి ఆధ్వర్యంలో కార్యదర్శి కనికిరెడ్డి పుట్టినరోజు



రావులపాలెం : నిరంతర శ్రమజీవి, కష్టించి పనిచేసే వ్యక్తి, అందరినీ కలుపుకుంటూ, తోటి వారిని ప్రేమించే మనస్తత్వం గల వ్యక్తి కర్రి అశోక్ రెడ్డి అని సిఆర్‌సి అధ్యక్షులు మల్లిడి కనికిరెడ్డి అన్నారు. శుక్రవారం సిఆర్‌సి రూపశిల్పి డా॥ గొలుగూరి వెంకటరెడ్డి, అధ్యక్షులు మల్లిడి కనికిరెడ్డిల ఆధ్వర్యంలో కార్యవర్గ, వ్యవస్థాపక సభ్యుల సమక్షంలో కార్యదర్శి కర్రి అశోక్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా కనికిరెడ్డి మాట్లాడుతూ కార్యదర్శిగా అశోక్‌రెడ్డి సిఆర్‌సికి అనునిత్యం ఎనలేని సేవలు అందిస్తున్నారని, ఆయన సేవలతో సిఆర్‌సి మరింత అభివృద్ధి చెందు తుందని కొనియాడారు. అశోక్‌రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని, సిఆర్‌సికి మరింత సేవ చేయాలని సిఆర్‌సి సభ్యులు ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్‌చేసి, పేదలకు స్వీట్లు, దుప్పట్లు పంపిణీ చేసారు. రావులపాలెం పరిసర ప్రాంత పేద చిన్నారులకు వేశవి దృష్ట్యా అనస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అశోక్‌రెడ్డి పాదరక్షలు పంపిణీ చేసారు.

ప్రత్యేకంగా పెడసనగంటి సీతారామమూర్తి శర్మ అవధాని అశోక్‌రెడ్డిని వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో కర్రి సుబ్బారెడ్డి, పడాల రామకృష్ణారెడ్డి, అంజనీకుమర్ రెడ్డి, ఓగిరెడ్డి వెంకటరెడ్డి, నాగిరెడ్డి, రవిబాబు, మోహిత్, సిఆర్‌సి సభ్యులు, ఫ్రెండ్స్ సర్కిల్ తదితరులు పాల్గొన్నారు.

## 28 నుంచి డౌనూరు బోడకొండమ్మ జాతర

కొయ్యూరుః ఈ నెల 28 నుంచి మూడు రోజుల పాటు డౌనూరులో వెలసిన బోడకొండమ్మ జాతర నిర్వహణకు ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది. గిరిజనులు ఆరాధ్య దైవంగా కొలిచే ఈ బోడకొండమ్మ జాతరను పురస్కరించుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు కమిటీ వివరించింది.

అధిక సంఖ్యలో భక్తులు హాజరై జాతర మహోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## క్షయవ్యాధితో భయం లేదు

### డీఎంహెచ్‌వో చెంచయ్య

శ్రీకాకుళం : క్షయవ్యాధితో భయం లేదని, ఆరు నెలల పాటు మందులు వినియోగిస్తే వ్యాధి నయమవుతుందని డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.చెంచయ్య అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శ నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, దీనిలో భాగంగా ప్రతి నెల మూడో శుక్రవారం వ్యాధిపై జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. సీబీనాట్ పరికరం ద్వారా ఒక్కరోజులోనే వ్యాధి నిర్ధారణ చేస్తున్నామన్నారు.

## వాడపల్లిలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



రావులపాలెం : భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను చాటిచెప్పే సాంప్రదాయ కళ కూచిపూడి నృత్యం అని ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు అన్నారు. శనివారం ఆలయంలో ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనను తిలకించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పాశ్చాత్య నృత్యాలు, డిస్కో, డిజె డాన్స్‌ల్లో ఈ కూచిపూడి నృత్యం మరుగునపడిపోయిన తరుణంలో కాకినాడకు చెందిన సూర్య నృత్య నికేతన్, కరపకు చెందిన సాయి ప్రియ కూచిపూడి అకాడమీ, హైదరాబాద్‌కు చెందిన మంజీర డాన్స్ అకాడమీ సంస్థలు వందలాది మందికి కూచిపూడి నేర్పించి నాట్యంలో ప్రావీణ్యుల్ని చేయడం శుభపరిణామమని అన్నారు. కరపకు చెందిన దేవగుప్తాపు సాంబశివరావు కుమార్తె సాయి ప్రియ తన వద్ద శిక్షణ పొందిన ఐదేళ్ళలోపు చిన్నారులతో శుక్రవారం కాకినాడ శ్రీ బాలాత్రిపుర సుందరి అమ్మవారి ఆలయంలో నాట్య ప్రదర్శన నిర్వహించగా దేవదాయ శాఖ అధికారులు ఈ నాట్య ప్రదర్శనను తిలకించి తన్మయుగ్దులై శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి, వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో కూచిపూడి ప్రదర్శనలు ఏర్పాటు చేసారు. సాయి లహరి శిష్యులైన లాస్య, లలిత, యక్షిత, మౌళికలతో కలసి రెండు ఆలయాల్లో సాంప్రదాయ కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి వందలాది మంది భక్తుల మన్ననలు, ఆదరాభిమానాలు చూరగొన్నారు. చిన్నారులను ఈవోలు ముదునూరి సత్యనారా యణరాజు, మాచిరాజు లక్ష్మినారాయణ, సూపరింటెండెంట్ కుమార్ అచ్చులు శేషు, చక్రవర్తి అయినవిల్లి సూర్యనారాయణ మూర్తి తదితరులు ఘనంగా సన్మానించారు. చిన్నారులకు సంస్థ నిర్వాహకులకు స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు.

## విజ్ఞాన వీచికలు వి ఎం ఆర్ డి ఏ మ్యూజియంలు

### పద్మభూషన్ డా.సరోజ్ ఘోస్



విశాఖపట్నం : వి ఎం ఆర్ డి ఏ, మే 18: వి ఎం ఆర్ డి ఏ నిర్వహి స్తున్న మ్యూజియంలు విజ్ఞాన వీచికలుగా భాసిల్లుతూ పర్యాటకులను ఆకర్షించడం లో ప్రధాన భూమిక పోషిస్తున్నాయని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియంల విశ్రాంత డైరెక్టర్ జనరల్ పద్మభూషన్ డా.సరోజ్ ఘోస్ అభివర్ణించారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం లో నిర్వహిస్తున్న ఒక కార్యక్రమానికి విచ్చేసిన సరోజ్ ఘోస్ శనివారం వి ఎం ఆర్ డి ఏ మెట్రోపాలిటన్ కమిషనర్ బసంత్ కుమార్ ను వ ం ా ్య ద ్ వ ్ర ా ం ్ వ క ం గా కలుసుకున్నారు. అనంతరం వి ఎం ఆర్ డిఏ ఆధ్వర్యం లో నిర్వహించ బడుతున్న కురుసుర, టి యు , కైలాసగిరి పై నున్న తెలుగు మ్యూజియం లను సందర్శించారు. ఈ మ్యూజియంలు ఎంతగానో ఆకట్టుకుం టున్నాయని , సందర్శించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కురుసుర లో అనేక విషయాలను అడిగి తెలుసు కున్నారు. టియూ ఉన్న సౌకర్యాలను పరిశీలించి అక్కడ వినియోగిస్తున్న అధునాతన ఎక్విప్మెంట్ , ఆడియో ద్వారా వివరించడం వంటివి బాగున్నాయని కొనియాడారు. బీచ్ రోడ్ నందు హంటర్, హంటెడ్ ఎదురెదురుగా ఏర్పాటు చేయడం మంచి ఆలోచన అని కొనియాడారు . ఈ రెంటినీ అనుసంధానం చేస్తూ త్వరలోనే ఇంటెగ్రటెడ్ మ్యూజియం ను కూడా చేపట్టబోతున్నామని కమిషనర్ బసంత్ కుమార్ వివరించారు. తెలుగు మ్యూజియంలో అనేక చారిత్రక అంశాలను పొందుపరిచారని, ఎంతో సమాచారం అందిస్తున్నారని, ఇది యువతకు చాలా ఉపకరిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నేచురల్ హిస్టరి పార్క్ అండ్ మ్యూజియం అండ్ రిసర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా పిల్లలకు, యువతకు జీవ వైవిధ్యం, ప్రకృతి పరిరక్షణల పై అవగాహన కల్పించడానికే కాక పర్యాటకులను ఆకర్షించేలా విశాఖ లో ఏర్పాటు కానున్న ప్లానిటోరియంకు వి ఎం ఆర్ డి ఏ సహకరించాలని ఆ సంస్థ మెంబర్ సెక్రెటరీ ఆచార్య కె.వి.సుబ్బారావు కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ రవికుమార్ ,ఈఈ బలరామ రాజు , డి.ఈ మధు, ఆర్కిటెక్ట్ శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న గిరిజనులు

అనంతగిరి : త్రాగు నీరు గురించి ఇబ్బందులు పడు చున్న గిరిజన ప్రజలు,. అనంతగిరి, మండలంలో లుంగపర్తి పంచా యతీ ఎర్రమెట్ట గ్రామంలో శుక్రవారం భారీ వర్షం కారణంగా మంచినీటి లేక పోవడంతో ఇసుక లోని కుండి ఏర్పాటు చేసి మహిళలు నీరు తోడు తుండగా కిల్లో సురేంద్ర సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు అరకు ఎమ్మెల్యే అభ్యర్థి పరిశీలించారు.



# దుమ్మురేపిన బుల్ రన్

**-కొనుగోళ్ల జోష్‌లో మదుపరులు..**
**-భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు**
**-సెన్సెక్స్ 537, నిఫ్టీ 150 పాయింట్లు వృద్ధి..**
**-రూ.1.4 లక్షల కోట్లు పెరిగిన సంపద**

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెట్టుబడులు పోటెత్తాయి. శుక్రవారం మదుపరుల కొనుగోళ్ల జోష్‌తో సూచీలు భారీ లాభాల్లోకి దూసుకెళ్లాయి. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్‌పోల్స్ విడుదల కానున్న క్రమంలో మార్కెట్లు బుల్ రన్‌ను సంతరించుకోవడం ఆశ్చర్యపరుస్తున్నది. అయితే కేంద్రంలో మళ్లీ సుస్థిర ప్రభుత్వం వస్తుందని, సంస్కరణల ప్రవాహం కొనసాగుతుందన్న విశ్వాసంతోనే మదుపరులు పెట్టుబడులకు ముందుకొచ్చారని సెంట్రమ్ బ్రోకింగ్ లిమిటెడ్ వెల్త్ విభాగం రిసెర్చ్ హెడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు జగన్నాథం తునుగుంట్ల ట్రేడింగ్ సరళిని విశ్లేషించారు. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 537.29 పాయింట్లు లేదా 1.44 శాతం ఎగబాకి 37,930.77 వద్ద ముగియగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 150.05 పాయింట్లు లేదా 1.33 శాతం ఎగిసి 11,40 7.15 వద్ద నిలిచింది. మదుపరుల సంపద రూ. 1.4లక్షల కోట్లు ఎగిసింది. ఆయా రంగాలవారీగా ఆటో, ఎఫ్‌ఎంసీజీ, ఫైనాన్స్, బ్యాంకింగ్, క్యాపిటల్ గూడ్స్ సూచీలు 2.45 శాతం వరకు పెరుగగా, హెల్త్‌కేర్, ఐటీ, టెక్నాలజీ రంగాల సూచీలు 0.99 శాతం మేర నష్టపోయాయి. ఇక తాజా ట్రేడింగ్‌లో మిడ్-క్యాప్, స్మాల్-క్యాప్ సూచీలూ లాభాలను అందుకున్నాయి.

**వీగిన ట్రేడ్ వార్ భయాలు?**

అంతర్జాతీయంగా ప్రతికూల పవనాలు వీస్తున్నా.. భారతీయ మార్కెట్లు మాత్రం లాభాల్లో పరుగులు పెడుతుండటం గమనార్హం. చైనా టెలికం దిగ్గజం హువావీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిషేధం విధించిన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య యుద్ధం భయాలు గ్లోబల్ మార్కెట్లను వెంటాడుతున్నాయి. అయినప్పటికీ ఈ ప్రభావం దేశీయ స్టాక్ మార్కెట్లపై కనిపించకపోవడం..




మదుపరుల పెట్టుబడుల సరళికి నిదర్శనంగా నిలుస్తున్నది. ట్రేడ్ వార్ భయాలు వీగిపోయాయన్న అంచనాలనూ పలువురు నిపుణులు వ్యక్తం చేస్తుండటం విశేషం. కాగా, బ్యాంకింగ్, ఆటో రంగాల షేర్లు మదుపరులను అమితంగా ఆకట్టుకున్నాయి. ఇక ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 467.78 పాయింట్లు లేదా 1.24 శాతం, నిఫ్టీ 128.25 పాయింట్లు లేదా 1.13 శాతం పెరిగాయి.

**టాప్‌గేర్‌లో బజాజ్ ఫైనాన్స్**

బజాజ్ ఫైనాన్స్ షేర్ల విలువ 6.09 శాతం పుంజుకున్నది. ఈ జనవరి-మార్చి త్రైమాసికంలో సంస్థ నికర లాభం 50 శాతం ఎగబాకడం, బజాజ్ ఆటో ఆర్థిక ఫలితాలూ ఆకట్టుకోవడం వల్లే షేర్ల విలువ భారీగా పెరిగిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హీరో మోటోకార్ప్, మారుతి సుజుకీ, కొటక్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌యూఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐటీసీ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, కోల్ ఇండియా, ఎస్‌బీఐ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ షేర్ల విలువ కూడా 4.26 శాతం మేర పెరిగింది. అనిల్ అంబానీ గ్రూప్‌నకు చెందిన రిలయన్స్ క్యాపిటల్ షేర్ల విలువా 2.18 శాతం పెరుగడం గమనార్హం. అయితే యెస్ బ్యాంక్, వేదాంత, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, సన్ ఫార్మా, టీసీఎస్, ఎన్టీపీసీ షేర్ల విలువ 2.36 శాతం పడిపోయింది.

**జెట్ షేర్లు 25 శాతం డౌన్**

అప్పుల ఊబిలో కూరుకుపోయి విమానయాన సేవలకు దూరమైన దేశీయ ప్రైవేట్ రంగ విమానయాన సంస్థ జెట్ ఎయిర్‌వేస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిలోనే ఉంటున్నాయి. గత నెల 17న సర్వీసులను పూర్తిగా నిలిపివేయగా, ఈ నెల రోజుల్లో సంస్థ షేర్ విలువ దాదాపు 25 శాతం దిగజారింది. బీఎస్‌ఈలో ఏప్రిల్ 18న రూ.163.90 వద్దనున్న జెట్ షేర్ విలువ.. శుక్రవారం రూ.124.10 వద్ద ముగిసింది. దీంతో గడిచిన ఈ నెల రోజుల్లో 24.28 శాతం క్షీణించినైట్లెంది. ఈ నెల 15నాటి ట్రేడింగ్‌లో ఏడాది కనిష్ఠాన్ని తాకుతూ ఒకానొక దశలో రూ.120.25 స్థాయికి పతనమైంది. సంస్థ ఉన్నతోద్యోగులు ఒక్కొక్కరు రాజీనామాలు చేస్తుండటంతో పునరుద్ధరణ అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. దీంతో మదుపరులు జెట్ షేర్లను వీలైనంత వరకు వదిలించుకుంటున్నారు.

**నష్టాల్లో గ్లోబల్ మార్కెట్లు**

అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం భయాలు అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. చైనా, దక్షిణ కొరియా సూచీలు నష్టాల్లోనే ముగియగా, ఐరోపాలోని ప్రధాన స్టాక్ మార్కెట్లైన ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ సూచీలూ నష్టాల్లోనే కదలాడాయి. కాగా, గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగాయి. స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్ సమయంలో బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 0.26 శాతం ఎగిసి 72.81 డాలర్లను తాకింది. ఈ సెగ కూడా ఆసియా, పలు ఐరోపా స్టాక్ మార్కెట్లను తగిలిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# నల్లధనం వివరాలివ్వం!

న్యూఢిల్లీ: స్విట్జర్లాండ్ నుంచి అందుకున్న నల్లధనం కేసుల సమాచారాన్ని పంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద దాఖలైన ఓ పిటీషన్‌కు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సమాధానమిస్తూ నల్లధనంపై ఒక్కో కేసు ఆధారంగా భారత్, స్విట్జర్లాండ్ సమాచారాన్ని పంచుకుంటున్నాయని, ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అని పేర్కొన్నది. అయితే ఈ సమాచారానికి గోప్యత అత్యంత అవసరమన్న ఆర్థిక శాఖ.. అందుకే ఆర్టీఐ కింద కూడా వివరాలను తెలియపరుచలేమని స్పష్టం చేసింది. సమాచారం బయటకు పొక్కితే అక్రమార్కులకు ప్రయోజనం చేకూరవచ్చని, ఆయా దేశాలకూ నష్టం వాటిల్లవచ్చని వివరించింది. స్విట్జర్లాండ్ నుంచి పొందిన నల్లధనం కేసుల వివరాలు, అందులో ప్రమేయమున్న సంస్థలు, వ్యక్తుల పేర్లు, వారిపై తీసుకున్న చర్యలను తెలియజేయాలంటూ ఆర్టీఐ పిటీషన్ దాఖలైంది. ఇతర దేశాల నుంచీ అందుకున్న నల్లధనం కేసుల వివరాలను చెప్పాలని అందులో పిటీషనర్ కోరారు. 2016 నవంబర్ 22న ఓ సంయుక్త డిక్లరేషన్‌పై ఇరు దేశాలు సంతకాలు చేయగా, దాని ప్రకారం భారత్-స్విట్జర్లాండ్ మధ్య ఆర్థిక సంబంధిత వివరాలు ఆటోమేటిగ్గా ఒకరికి ఒకరు అందుకునే వీలు చిక్కింది. ప్రభుత్వం కన్నుగప్పి సంపాదించిన తమ అక్రమ సంపదను విదేశాల్లో దాచుకోవాలనుకునే అవినీతిపరులకు స్విట్జర్లాండ్ వంటి దేశాలు స్వర్గధామాలుగా ఉన్న విషయం తెలిసిందే. అయితే నల్లధనం వెలికితీతే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ఈ దేశాలన్నింటితో సమాచార మార్పిడి ఒప్పందాలను కుదుర్చుకున్నది. ఈ క్రమంలోనే స్విట్జర్లాండ్‌లోని భారతీయుల సంపద వివరాలను కేంద్రం పొందగలుగుతున్నది.అంచనాలేమీ లేవుదేశం లోపల, బయటా చలామణిలో ఉన్న నల్లధనం ఎంత? అన్నదానిపై స్పష్టమైన అంచనాలేమీ లేవని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కాగా, ఇండో-ఫ్రెంచ్ ద్వంద్వ పన్నుల నిరోధక ఒప్పందం ప్రకారం పొందిన 427 హెచ్‌ఎస్‌బీసీ బ్యాంక్ ఖాతాల కేసుల్లో చర్యలకు ఉపక్రమించినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ కేసుల్లో రూ.8,465 కోట్ల అప్రకటిత ఆదాయం దాగున్నదని పేర్కొన్నది. మొత్తం ఈ 427 కేసుల మదింపు పూర్తయినట్లు చెప్పిన ఆర్థిక శాఖ.. 162 కేసుల్లో దాదాపు రూ.1291 కోట్ల జరిమానాలు వేసినట్లు వెల్లడించింది.

# గ్యాంగ్‌లీడర్ ఆగమనం



నాని కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం నాని గ్యాంగ్‌లీడర్. విక్రమ్ కె కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్, మోహన్ (సీవీఎం) నిర్మిస్తున్నారు. కార్తికేయ(ఆర్‌ఎక్స్100 ఫేమ్) కీలక పాత్రధారి. ఆగస్టు 30న ఈ చిత్రం విడుదలకానుంది. నిర్మాత చిత్ర విశేషాలు తెలియజేస్తూ మా సంస్థలో రూపొందుతున్న మరో విభిన్న కథా చిత్రమిది. ఈ నెల 14 నుంచి శంషాబాద్‌లో మూడో షెడ్యూల్‌ను చిత్రీకరిస్తున్నాం.

జూన్ 30తో షూటింగ్ పూర్తవుతుంది అని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ తెలుగు తెరపై ఇప్పటివరకు రాని సరికొత్త కథాంశమిది. కుటుంబ విలువలకు ఓ ఆసక్తికరమైన పాయింట్‌ను జోడించి రూపొందిస్తున్నాం.

అదేమిటన్నది తెరపై ఆసక్తిని పంచుతుంది. అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుంది అని చెప్పారు. ప్రియాంక, లక్ష్మీ, శరణ్య, అనీష్ కురువిళ్లా, ప్రియదర్శి, రఘుబాబు, వెన్నెలకిషోర్, సత్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్ రవిచంద్రన్, సినిమాటోగ్రఫీ: మిరోస్లా కుబా బ్రోజెక్, మాటలు: వెంకీ, డార్లింగ్‌స్వామి, కళా దర్శకత్వం: రామ్‌కుమార్, ఎడిటింగ్:నవీన్ నూలి.

# గెలుపు కోసం యుద్ధం!



పడిన చోటే నిలబడాలని ప్రయత్నించి విజయం సాధించిన ఓ యువకుడి కథ ఇది. వయసులో చిన్నోడైనా పెద్దలతో పోటీపడ్డాడు. అప్పుడు ఆ పెద్దలు ఏం చేశారు? ఆ తరువాత ఏం జరిగింది? ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి? గెలుపు కోసం ఓ యువకుడు ఎలాంటి యుద్ధం చేశాడన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే అన్నారు రఘు జయ. ఆయన తెరకెక్కిస్తున్న చిత్రం ఎవడు తక్కువ కాదు. ఎ స్టోరీ ఆఫ్ బ్రేవ్ హార్ట్ ఉపశీర్షిక. విక్రమ్ సహిదేవ్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.

లగడపాటి శ్రీధర్ నిర్మిస్తున్న ఈ త్రం ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన ప్రచార చిత్రాలకు, పాటలకు మంచి ఆదరణ లభించింది. పగ, ప్రతీకారం నేపథ్యంలో సరికొత్త కథ, కథనంతో తెరకెక్కిన చిత్రమిది.

ఇందులో ఓ అందమైన ప్రేమకథ కూడా వుంది. సహజత్వానికి చాలా దగ్గరగా దర్శకుడు రఘు జయ ఈ చిత్రాన్ని రూపొందించారు.

విక్రమ్ సహిదేవ్ నటన, సంభాషణల్ని పలికిన తీరు బాగుందని ట్రైలర్ చూసిన వారంతా ప్రశంసిస్తున్నారు.

దర్శకుడు సుకుమార్ అభినందించడం మర్చిపోలేను. సినిమా చూసి ప్రేక్షకులు విక్రమ్‌ను అభినందిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. ప్రియాంక జైన్, రఘు కారుమంచి తదితరులు నటిస్తున్నారు.

## చిత్రభాను

# జోషెత్తించిన... శశిప్రీతమ్ షో...!!






విశాఖపట్నం : సంగీత సాగరం ఉప్పొంగింది... నాట్య మయూరాలు ఉరకలు వేశాయి... హాస్యం పరవళ్లు తొక్కింది...! గురజాడ కళాక్షేత్రంలో శనివారం రాత్రి జరిగిన 'శశిప్రీతమ్ గ్రాండ్ మ్యూజికల్ ఈవెంట్' ఆబాలగోపాలన్నీ ఉర్రూతలూగించింది. మ్యూజిక్... డ్యాన్స్.. కామెడీ... హంగామాల సంగమంలో ప్రేక్షకులు ఆనందతాండవం చేశారు. సంప్రదాయబద్ధంగా గణేశపంచరత్నతో 'మిస్ వైజాగ్' రచన వేపా కూచిపూడి నృత్యాంశంతో కార్యక్రమానికి లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ఆడిటోరియం చివర ప్రేక్షకుల్లో ఒకరిగా కూర్చొని అకస్మాత్తుగా ఆ మధ్యలోంచి 'గులాబీ' చిత్రం కోసం తాను, సంగీతం సమకూర్చి ఆలపించిన 'మేఘాలలో తేలిపొమ్మన్నది..' పాటతో శశిప్రీతమ్ ప్రేక్షక హృదయాలను కొల్లగొట్టడం ఆరంభించారు. ఆ తర్వాత నాలోనే పొంగే నర్మద..., రావా రావా రవినీ..., రూప్ తేరా మస్తానా... వంటి హుషారైన గీతాలతో దఫ దఫాలుగా శశిప్రీతమ్ బృదం తనదైన శైలిలో ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించింది. 'సకల కళావల్లభుడు' ఫేం సినీ కథానాయకి మేఘ్లా ముక్తా బృందం 'జై లవకుశ' చిత్రం నుంచి 'స్వింగ్ జరా స్వింగ్ జరా...' పాటకు అద్భుతమైన హావభావాలు ప్రదర్శించి కుర్రాకురును కుదిపేయడంతో ఆడిటోరియం కేరింతలతో హోరెత్తింది. వర్ధమాన సినీ నేపథ్య గాయకుడు అనుదీప్ 'మజిలీ' చిత్రం నుంచి 'ప్రియతమా ప్రియతమా...' గీతాన్ని హృద్యంగా ఆలపించి ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. ఆ తర్వాత మరో వర్ధమాన నేపథ్యగాయిని శృతితో కలసి 'దేవీ పుత్రుడు' చిత్రం నుంచి 'తెల్ల తెల్లని చీర జారు తున్నాది సందెవేళ...' యుగళగీతం (డ్యూయెట్) ఆవిష్కరించిన తీరు హుషారుగొలిపింది. జబర్దస్త్ ఫేం బుల్లెట్ భాస్కర్ తన బృందం సభ్యులు సునామీ సుధాకర్, నాటీ నరేష్, ఉరిమే ఉదయ్ హాస్యాన్ని పుంఖానుపుంఖాలుగా స్కిట్లతో పండించి తెరలు తెరలుగా ప్రేక్షక మన్ననలందుకున్నారు. ప్రఖ్యాత బుల్లితెర యాంకర్ల జంట విజయ, భాను సందర్భోచితమైన చక్కటి చమత్కారాలతో కార్యక్రమాన్ని ఆద్యంతం ఆసక్తికరంగా నడిపించారు. నీ ఎం ఆర్ గ్రూప్ సంస్థల అధినేత మావూరి వెంకట రమణ, ఎస్‌డీవీ(శ్రీదేవి కేబుల్) మేనేజింగ్ డైరెక్టర్ ఇసుకపల్లి రామకృష్ణంరాజు, ఎగ్జిబిషన్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ కార్యదర్శి







నర్వోత్తమ రెడ్డి, అమెజాన్ వైస్ ప్రసిడెంట్ రవి వంచికంటి, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమ ప్రాయోజితులు (స్పాన్సరర్లు) త్రిలోచని ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్ వి. శ్రీనివాస్ సింగ్, మేనేజింగ్ డైరెక్టర్ మాచినేని శ్రీనివాస్, డైరెక్టర్ రామలింగా రెడ్డి పాల్గొన్నారు. ప్రేక్షకుల్లో 100మందిని లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి శ్రీ రుగ్వేద శ్రీ సిటీ, భోగాపురం వెంచర్ తరపున స్కూటర్, స్మార్ట్‌ఫోన్, వాటర్ ప్యూరిఫైయర్, వెట్ గ్రైండర్, ఎలక్ట్రిక్ కుక్కర్, నాన్ స్టిక్ ప్యాన్, కిచెన్ సెట్, మొబైల్ ఫోన్లు తదితర మూడు లక్షల రూపాయల విలువైన బహుమతులను అతిథుల చేతులమీదుగా అందజేసింది. వేసవి సెలవులు, వారాంతం కలసిరావడంతో కిక్కిరిసిన ప్రేక్షకులతో కళాక్షేత్రం కళకళలాడింది.



# అప్పన్నకు రెండవ విడత చందన సమర్పణ

• భక్తజనంతో కిక్కిరిసిన సింహగిరి • నీలాద్రి గుమ్మమునుండే భక్తులకు దర్శనాలు



సింహాచలం : శ్రీ సింహాద్రి నాధునికి వైశాఖ పౌర్ణమి సందర్భంగా రెండవవిడత చందన సమర్పణ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. చందన సమర్పణలో భాగంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేకపూజలు అనంతరం భాండాగారంలో ముందుగా సిద్ధంచేసిన సుగంధ వన మూళిక మిళితమైన మూడుమనుగుల చందనాన్ని స్వామికి రెండవ విడత సమర్పణగా పూతగా పూశారు ప్రత్యేకార్చనలు జరిపిన అనంతరం ఉదయం 6 గం లకు భక్తులకు దర్శనం కల్పించారు .

పౌర్ణమి రెండవ విడత చందనసమర్పణ శనివారం కావడంతో భక్తులు భారీ ఎత్తున హాజరుకావడంతో సింహగిరి భక్తజన సంద్రంగా మారింది సింహాచలం పురవీధులు మెయిన్ రోడ్ ప్రాంతంలో భక్తులుతో కిక్కిరిశాయి.

వాహనాల రాకపోకలతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. మండుటెండలలో భక్తులు చెట్లక్రింద వంటలు చేసుకొని సేదతీరారు .భక్తులు భారీగా హాజరుకావడంతో క్యూ లైన్లు అన్ని కిటకిటలాడాయి రద్దీ దృష్ట్యా దేవస్థానం అధికారులు నీళాద్రి గుమ్మం వద్దనుండి భక్తులకు దర్శనం కల్పించి లఘు దర్శనం ఏర్పాటుచేశారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కె కె రాజు



విశాఖపట్నం : రంజాన్ మాసం సందర్భంగా ఉత్తర నియోజకవర్గ వై కా పా అభ్యర్థి కె కె రాజు శనివారం ముస్లిం సోదరులతో కలిసి అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్ లో గల చిన్నూరు మసీదు కు వెళ్లి అక్కడ రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం పెద్దలు ఆశీర్వాదం పొందారు.

ఈ కార్యక్రమంలో నవాబ్, బాబ్ జాన్, ముత్యం సూర్యారావు, పోతు సత్యనారా యణ, ముత్యం సుధా తదితరులు పాల్గొన్నారు.

## 23లోపు ఎప్పుడైనా
# రీపోలింగ్ నిర్వహించవచ్చు



అమరావతి: సామాజిక మాధ్యమాల్లో ఇటీవల వైరల్ అవుతున్న వీడియోలు చిత్తూరు జిల్లా చంద్రగిరివి కాదని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి గోపాలకృష్ణ ద్వివేది స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని 7 పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం రీపోలింగ్ నిర్వహించనున్న నేపథ్యంలో ఈ వీడియోలు వైరల్‌కావడం చర్చనీయాంశమైంది. మరోవైపు రీపోలింగ్ విషయంలో తెదేపా నేతలు వేసిన పిటిషన్‌పై ఈసీ కౌంటర్, సంబంధిత వీడియో దృశ్యాలను కోర్టుకు అందించామన్నారు. ఆదివారం రీపోలింగ్ జరిగే ఏడు చోట్ల వీడియో ఆధారాలతోనే ఈసీ చర్యలకు ఉపక్రమించిందని తెలిపారు. రాష్ట్రంలో 23వ తేదీలోపు ఎప్పుడైనా రీపోలింగ్ నిర్వహించవచ్చని ద్వివేది స్పష్టం చేశారు.

రీపోలింగ్‌కు సంబంధించిన లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎన్నికల సంఘానికి పంపడంలో తప్పేంటని ప్రశ్నించారు. వీవీప్యాట్లలో మాక్ పోలింగ్ స్లిప్పులు తొలగించని వాటిని లాటరీ నుంచి మినహాయిస్తామని ద్వివేదీ వెల్లడించారు. ర్యాండమైజేషన్ నుంచి సీఆర్పీ చేయని వాటికి మినహాయింపు ఇస్తామన్నారు.పోస్టల్ బ్యాలెట్ల జారీలో ఎక్కడా అవకతవకలు జరగలేదని, ఎవరైనా నేరుగా, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే తప్పకుండా స్పందిస్తామని ద్వివేది చెప్పారు. లెక్కింపు రోజు ఫలితాలు వెల్లడించాల్సిన బాధ్యత రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్వో), పరిశీలకులదేనని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన తర్వాతే ఆర్వో ఫలితాలను ప్రకటించాలని, లెక్కింపునకు సంబంధించిన నిర్ణయాధికారాలన్నీ ఆర్వో, పరిశీలకులదేనని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మే 23న లెక్కింపు విధుల్లో 200 మంది ఆర్వోలు, 200 మంది పరిశీలకులు ఉన్నట్లు ద్వివేది వెల్లడించారు.

# చంద్రగిరిలో రీపోలింగ్

అమరావతి: తుదిదశ పోలింగ్‌కు కొన్ని గంటల ముందు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని మరో రెండు కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని తాజాగా ఆదేశించింది. రామచంద్రాపురం మండలంలోని కుప్పం బాదూరు, కాలూరులో ఆదివారం రీపోలింగ్ జరగనుంది. ఇప్పటికే ఎన్.ఆర్.కమ్మపల్లి, పులవర్తివారిపల్లి, కొత్తకండ్రిగ, కమ్మపల్లి, వెంకటరామాపురం కేంద్రాల్లో రీపోలింగ్ నిర్వహించాలని ఇటీవలే ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

## విశాఖలో సరికొత్త 2019 ఎడిషన్
# బజాజ్ డామినర్ 400 ఆవిష్కరణ

సరికొత్త డామినర్ 400లో ఉంది మరింత శక్తివంతమైన ఇంజన్ మరియు అప్సైడ్ డౌన్ ఫ్రంట్ ఫోర్క్




విశాఖపట్నం : భారతదేశంలో అగ్రశ్రేణి ఆటోమొబైల్ తయారీ సంస్థ బజాజ్ ఆటో వారి సరికొత్త 2019 డామినర్ 400ను నేడు భారతదేశపు నం.1 ఆటోమొబైల్ డీలర్ వరుణ్ బజాజ్ సిరిపురం షోరూంలో ఆవిష్కరించారు.

మరింత శక్తివంతమైన ఇంజన్, ఆధునిక సాంకేతిక సుగుణాలు మరియు విలక్షణమైన ఎగ్జాస్ట్ నోట్ దీనిలో అమర్చబడ్డాయి. 2017లో విడుదలైన డామినర్ ఒక అద్భుతమైన స్పోర్ట్స్ టూరర్ గా పేరు గాంచింది. స్పోర్ట్స్ బైక్ సామర్థ్యంతో సుదూర ప్రయాణాలకు అత్యంత సౌకర్యవంతమైన బైక్గా డామినర్ కష్టమర్ల ఆదరాభిమానాలను చూరగొంది.

లిక్విడ్ కూల్డ్ 373.3 సిసి ఇంజన్ ఇస్తుంది. అత్యధిక 40 PS పవర్. కొత్త 43 మి.మీ. అప్ సైడ్ డౌన్ ఫోర్క్ ఇస్తుంది శక్తివంతమైన కండలు తిరిగిన రూపంతో గొప్ప హ్యాండ్లింగ్ మరియ సౌకర్యం. కొత్త ట్విన్ బ్యారెల్ ఎగ్జాస్ట్ నుండి వెలువడే అద్భుతమైన ధ్వని, స్పోర్ట్స్ టూరర్ యొక్క గొప్ప అనుభూతిని ఇస్తుంది. ఆటోమేటిక్ గా ఆన్ అయ్యే హెడ్ ల్యాంప్స్, ట్విన్ ఛానల్ ఎబిఎస్, స్లిప్పరీ క్లచ్, బీమ్ టైప్ పెరీమీటర్ ఫ్రేమ్, కొత్త ట్రెయిల్ ల్యాంప్స్ దీని ప్రత్యేకతలు.

ఈ సందర్భంగా వరుణ్ బజాజ్ సి.ఇ.ఓ. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, సిటీ రైడర్స్ మరియు దూర ప్రయాణాలు చేసే టూరర్లు డామినర్ 400ను అమితంగా ఎంపిక చేస్తున్నారని, సుదూర ప్రయాణాలకు, చాలెంజింగ్ పోటీలకు దీనినే ఎంపిక చేస్తున్నారని తెలిపారు.

కొత్త 2019 డామినర్ 400 ఎబిఎస్ వెర్షన్ ధర రూ.1,74,125 (ఎక్స్ షోరూం ) నుండి ప్రారంభం.

ఆరోరా గ్రీన్ మరియు వైన్ బ్లాక్ రంగుల్లో ఇది లభిస్తోంది.

## డిజిటల్ కరెన్సీతోనే
# ధన ప్రవాహానికి అడ్డుకట్ట

ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే ముఖ్యం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు

దిల్లీ: పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి విమర్శించారు. రూ.2వేల నోటు ప్రవేశపెట్టడంతో ఈ ఎన్నికల్లో ధన ప్రవాహం మరింత పెరిగిందన్నారు. భారత్‌లో ఎన్నికల విధానం-జవాబుదారీతనంపై దిల్లీలోని ఐఐసీలో సదస్సు జరిగింది. చంద్రబాబు, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ మదన్ బి లోకూర్, మాజీ సీఈసీ ఎస్.వై ఖురేషీతో పాటు పలువురు ప్రముఖులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. డిజిటల్ కరెన్సీ ద్వారా ఎన్నికల్లో ధన ప్రవాహానికి అడ్డుకట్ట వేయవచ్చన్నారు. డిజిటల్ కరెన్సీపై తాను చేసిన సూచనలను కేంద్రం పట్టించుకోలేదని వెల్లడించారు. ఎన్నికల్లో గెలుపోటములకన్నా ప్రజాస్వామ్యాన్ని కాపాడటమే ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఖురేషీ మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థలోకి వీవీ ప్యాట్లు రావడానికి ఆద్యుడు చంద్రబాబేనని గుర్తు చేశారు. అప్పుడు చంద్రబాబు చెప్పిన విషయాలతో ఈసీ ఏకీభవించిందన్నారు. ఆయన చెప్పిన తర్వాతే వీవీ ప్యాట్లు తీసుకురావాలని ఈసీ నిర్ణయం తీసుకుందన్నారు.

ఆరోజు చంద్రబాబుతో పాటు చౌతాలా, లాలూ ప్రసాద్ యాదవ్ ఈసీని కలిశారు. చంద్రబాబు చెప్పిందే తమకు అంగీకారమని చౌతాలా, లాలూ అన్నారు. నేను సీఈసీగా ఉన్నప్పుడు వివిధ పార్టీల నేతలతో మాట్లాడా. చంద్రబాబు చెప్పిందే తమకు ఆమోదమని వివిధ పార్టీల నేతలు అన్నారు. ఎన్నికల విధానంలో సాంకేతికత తేవాలని చెప్పింది చంద్రబాబే.

# వైభవంగా సత్యనారాయణ స్వామివారి చక్రస్నానం



అన్నవరం : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం అర్చకస్వాములు 3గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ, 8 గంటలకు వేదపండితులు చతుర్వేద పారాయణ, నిర్వహించారు.

ముందుగా తెల్లవారుఝామున 5 గంటలకు శేషహోమం, కొట్నాలు. వైదిక కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8.30 గంటలకు నూతన వధూవరులు సత్య దేవుడు అనంతలక్ష్మీ అమ్మవార్లను పెండ్లి పెద్దలు సీతారాముల వెంటరాగా కొండదిగువున పంపాసరోవరం వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చి పుష్పాలంకృతమైన సింహా సనం పై వేంచింప చేసి వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామీ అమ్మవార్లకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం , ప్రత్యేక అభిషేకములు తదితర వైదిక క్రతువులు ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన పుష్కరిణిలో ఉన్న పుణ్య జలాలలో చక్రస్నానాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, పురోహితులు, మరియు చైర్మన్ ఐ. వి.రోహిత్ ఈఓ సురేష్ బాబు సహాయ కమీషనర్ ఈరంకి జగన్నాధరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటలకు స్వామివారి అణివేటి మండపములో వేద మంత్రోచ్ఛారణలు మంగళ వాయిద్యాల నడుమ దేవస్థానం వైదిక బృందం ఆధ్వర్యంలో పాంచాహ్నిక దీక్షా కళ్యాణోత్సవాలలో భాగంగా నీలలోహిత గౌరీ పూజ, దండి యాడింపు, నాకబలి, ధ్వజావరోహణం, కంకణ విమోచన కార్యక్రమాలు స్మార్తాగమోక్తంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు కొండవీటి సత్యనారాయణ, పురోహితులు నాగాభట్ల కామేశ్వర శర్మ ,ముత్య సత్యనారాయణ శర్మ, చామర్తి కన్నబాబు,పాలంకి చిన పట్టాభిరామమూర్తి, అంగర సతీష్ శర్మ వేద పండితులు కపిలవాయి రామశాస్త్రి ,గొల్లపల్లి సుబ్రహ్మణ్య ఘనపాఠి , ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్ ఐ. వి.రోహిత్ , ఈఓ ఎం.వి.సురేష్ బాబు, సహాయ కమీషనర్ ఈరంకి జగన్నాధరావు ,ఇతర అధికారులు , అధిక సంఖ్యలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

### నేడు స్వామివారి శ్రీపుష్పయోగ మహోత్సవం

స్వామివారి వార్షిక కళ్యాణ మహోత్సవాలలో భాగంగా నేడు స్వామివారి నిత్య కళ్యాణ మండపంలో రాత్రి 7 గంటలకు వైభవంగా సుగంధభరిత పుష్పాలు, వివిధ రకముల పండ్లు తో నయన మనోహరంగా అలంకరించిన కళ్యాణ మండపములో శ్రీపుష్పయోగ మహోత్సవం నిర్వహించనున్నారు.





## పర్యావరణ పరిరక్షణ కొరకు
# రూ.188 కోట్లు కేటాయించి నవీన్ సర్కార్

భువనేశ్వర్: ఫొని తుపాను సృష్టించిన వినాశనం నుంచి ఒడిశా ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. గత నెల ఫొని వినాశనానికి రాష్ట్రం అతలాకుతలమైన విషయం తెలిసిందే. తుపాను దెబ్బకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యవరణం తీవ్రంగా దెబ్బతిన్నది. అనేక వృక్షాలు నేలకొరిగాయి.

ఫొని ధాటికి దాదాపు 20 లక్షలకు పైగా వృక్షాలు కుప్పకూలినట్లు కేంద్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. దీని ప్రభావం వాతావరణంపై తీవ్రంగా ఉంటుందని భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయన్ వెంటనే నష్ట నివారణ చర్యలను చేపట్టారు. పర్యవరణ పరిరక్షణ నిమిత్తం ఐదేళ్ల కాలానికి ప్రణాళికను ఏర్పాటు చేశారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com